మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 20-12-2025 | సంపుటి : 14 | సంచిక :194 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 20-12-2025 | Volume :14 | Issue:194 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాదరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

# ఆ పదవులు రద్దు

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (%ూూజు%) చైర్మన్లు, డైరెక్టర్లతో కూడిన పాలకవర్గాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు తొమ్మిది జిల్లాలకు చెందిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల (%ణజజదీ%) పాలకవర్గాలను కూడా తొలగిస్తూ శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని సహకార రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి.

**పదవీకాలం ముగింపు..**

రాష్ట్రంలోని సహకార సంఘాలకు గత ప్రభుత్వం హయాంలో 2020 ఫిబ్రవరి 13న ఎన్నికలు జరిగాయి. నిబంధనల ప్రకారం ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితోనే ముగిసింది. అయితే, పరిపాలనాపరమైన కారణాల దృష్ట్యా అప్పట్లో ప్రభుత్వం వీరి పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఆ పొడిగింపు గడువు కూడా ఆగస్టు 14వ తేదీతోనే పూర్తి కావడంతో, ప్రస్తుత ప్రభుత్వం పాత పాలకవర్గాలను పూర్తిగా రద్దు చేస్తూ తుది నిర్ణయం తీసుకుంది.

**తు సంక్షేమంలో సహకార సంఘాల పాత్ర..**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు వెన్నెముక వంటివి. రైతులకు అవసరమైన తక్షణ సాయాన్ని అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సాగు అవసరాల కోసం రైతులకు స్వల్పకాలిక , మధ్యకాలిక రుణాలను అందజేయడం చేస్తుంటాయి. వీటితో పాటు.. సొసైటీల ద్వారా సబ్సిడీపై నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు సరఫరా చేస్తాయి. ప్రభుత్వం మద్దతు ధరతో చేపట్టే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పీఏసీఎస్ కీలక బాధ్యత వహిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే వ్యవసాయ అనుబంధ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కూడా దీని బాధ్యత.

**పర్సన్ ఇన్ చార్జ్ పాలన దిశగా..**

పాలకవర్గాల రద్దు నేపథ్యంలో.. పీఏసీఎస్, డీసీసీబీల నిర్వహణ స్తంభించకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు లేదా కొత్త ఉత్తర్వులు



వచ్చే వరకు ఈ సంస్థల బాధ్యతలను పర్సన్ ఇన్ చార్జ్ కమిటీలకు లేదా ప్రభుత్వ అధికారులకు అప్పగించనున్నారు. ముఖ్యంగా తొమ్మిది జిల్లాల డీసీసీబీలకు జిల్లా కలెక్టర్లను బాధ్యులుగా నియమించడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో సహకార ఎన్నికలకు మార్గం సుగమం కానుంది. కొత్త జిల్లాల ప్రాతిపదికన ఈ సంఘాలను పునర్వ్యవస్థీకరించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అంశంలో అంబేద్కర్‌ది కీలకపాత్ర: –ద్రౌపది ముర్ము



హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భాగ్యనగరంలో ఇవాళ(శుక్రవారం) పర్యటిస్తున్నారు. పలు కార్యక్రమాల్లో రాష్ట్రపతి పాల్గొంటున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి పర్యటన షెడ్యూల్ బిజీ బిజీగా ఉంది. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు తెలంగాణ మంత్రి సీతక్క. రాష్ట్రపతి నిలయం నుంచి రామోజీ ఫిలిం సిటీకి వెళ్లారు. అక్కడ నిర్వహిస్తున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము, మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ పర్యటనలో ముర్ము వెంట మంత్రి సీతక్క ఉండనున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్రపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించారు.

నియామ కాల అంశంలో సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని తెలిపా రు. 1950 తర్వాత %ఖూూజ%, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఏర్పాటు అయ్యాయని గుర్తుచేశారు. పబ్లిక్ సర్వీస్

2 లో

## అఫ్ఘానిస్థాన్, మణిపూర్‌లో భూకంపం



డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : అఫ్ఘానిస్థాన్‌లో రిక్టరు స్కేలుపై 4.1 తీవ్రతతో శుక్రవారం ఉదయం భూకంపం సంభవించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో కేంద్రం ఉన్న ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. అయితే, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మరోవైపు, మణిపూర్‌లోని ఉఖ్రుల్‌లో తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో 2.9 తీవ్రతతో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. భూమికి సుమారు 35 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది.

## భారీగా లొంగిపోయిన మావోయిస్టులు



హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : మావోయిస్టు పార్టీకి మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారీగా మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. దాదాపు 40 మంది మావోయిస్టులు ఈరోజు (శుక్రవారం) తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర నాయకులతో పాటు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మావోయిస్టులు ఉన్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల సరెండర్‌పై ఈరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు డీజీపీ శివధర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించనున్నారు. లొంగిపోయిన మావోయిస్టులను మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టుల అంతం తప్పదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఆపరేషన్ కగార్ పేరుతో మావో యిస్టుల ఏరివేత చేపట్టారు. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు భద్రతాబలగాల కాల్పుల్లో మరణించారు. వారిలో మావోయిస్టు కీలక నేతలు కూడా ఉన్నారు. మావోయిస్టు కీలక నేత హిడ్మాతో పాటు చలపతి, బాలకృష్ణ, గణేష్, కట్టా రామచంద్రారెడ్డి, బస్వరాజ్ ఇలా అనేక మంది ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు.

మావోయిస్టు అధినేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడంతో మావోల ఉనికి ప్రశ్నార్థకంగా మారిపోయింది. ఈ క్రమంలో గత కొంతకాలంగా మావోయిస్టులు అడవులను వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. ఇప్పటికే భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవడం మావోయిస్టు పార్టీకి భారీ షాక్ అనే చెప్పుకోవాలి.

## సీఎం రేవంత్‌పై కవిత విమర్శలు

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : ఆదివాసులు, గిరిజనులపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత



తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు.

మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక

2 లో

## సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

సిరిసిల్ల, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) :పది మంది ఎమ్మెల్యేలతో ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. 66 శాతం జనం నీతోనే ఉంటే.. ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని సీఎం



రేవంత్‌కు ఆయన స్పష్టం చేశారు. పది మంది ఎమ్మెల్యేలు చెబుతున్నా.. అసెంబ్లీ స్పీకర్‌కు వినపడడం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిరిసిల్లలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్‌లుగా నూతనంగా ఎన్నికైన వారిని కేటీఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కడియం శ్రీహరి ఓపెన్‌గా చెప్పినా స్పీకర్‌కు కనపడలేదన్నారు. మాజీ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డిది కూడా ఓ బతుకేనా అంటూ మండి పడ్డారు. స్పీకర్ ముందు ఎమ్మెల్యేలు అబద్ధం చెప్పారని చెప్పారు. స్పీకర్ కూడా అబద్ధాలు చెబుతా రా? అంటూ కేటీఆర్ సందే

2 లో

## రామ్ సుతార్ మృతి

### శిల్ప కళకు తీరని లోటు: కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : ప్రపంచ ప్రఖ్యాత శిల్పకారుడు, గుజరాత్ సర్దార్ పటేల్ ఐక్యతా శిల్పం రూపకర్త,



## గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయం



హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) :రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బేగంపేటలోని ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజావాణి ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు తమ అనుభవా లను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్య ల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లలో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని వెల్లడించా రు.

2 లో

## 'ఇన్నాళ్లు ఆగాను.. కచ్చితంగా వచ్చి తీరుతుంది',



హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి కళ్లూ ఆ రెండు ఖాళీ మంత్రి పదవుల పైనే

2 లో


## మానవత్వం మరిచిన ఆస్పత్రి..




మేడ్చల్ ,డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘన్‌పూర్ ప్రాంతంలో ఉన్న ఓ ఆస్పత్రిలో చోటుచేసుకున్న అమానుష ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వైద్య చికిత్స కోసం వచ్చిన ఓ మహిళపై వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, శస్త్రచికిత్సను మధ్యలోనే నిలిపివేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ ఘటనతో బాధితురాలి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురై హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగారు. అలియాబాద్ గ్రామానికి

2 లో

## పంచాయతీ ఎన్నికలపై రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి. తాజాగా ఎన్నికల ఫలితాలు, ట్రెండ్స్ పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు నిర్మల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి బీజేపీ గణనీయమైన పురోగతి సాధించిందని అన్నారు. గతంలో ప్రాతినిధ్యం లేని జిల్లాల్లో కూడా ఈసారి బీజేపీకి మంచి ఓటింగ్ పడింది. కేంద్రం తీసుకువస్తున్న పథకాలు ప్రజల్లోకి వెళుతున్నాయి. ఈ క్రమంలోనే రోజు రోజుకీ బీజేపీపై ప్రజలకు విశ్వాసం పెరిగిపోతుంది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నిధులతో జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులను తమ స్వలాభం కోసం ఖర్చు చేయకుండా చూడాలంటే రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ విజయాల గురించి గొప్పలు

2 లో

# పంచాయతీ ఎన్నికలపై రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు

చెప్పుకుంటున్నాయి. చాలా చోట్ల అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయని విమర్శించారు. కానీ బీఆర్ఎస్ – కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదు.. రెండో ఒక్కటే. మహాత్మా గాంధీ అంటే బీజేపీకి ఎంతో గౌరవం, రామరాజ గ్రామస్వరాజ్యం కోసమే ఉపాధి హామీ పథకం పేరు మార్చడం జరిగిందని అన్నారు. ఉపాధి హామీ పథకం ఇంతకు ముందు 100 రోజులు ఉంటే దాన్ని కేంద్ర ప్రభుత్వం 120 రోజులకు పెంచింది.. దీని వల్ల ఎంతో మంది నిరుపేదలకు లాభం చేకూరుతుందని తెలిపారు.

# రామ్ సుతార్ మృతి శిల్ప కళకు తీరని లోటు: కేసీఆర్

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహ రూప శిల్పి, పద్మ భూషణ్ రామ్ వంజీ సుతార్ (%=ుఎ ఱుఅయఱ ూ్ఘుతీ%) మృతిపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రముఖుల విగ్రహాలకు రూపం పోసి.. ప్రపంచ స్థాయి ప్రతిభను కనబరిచి, శిల్ప కళా రంగంలో కోహినూర్ వజ్రంగా పోల్చదగిన రామ్ సుతార్ శిల్ప కళా సేవలను, బాబా సాహెబ్ అంబేద్కర్ రూపంలో తెలంగాణ రాష్ట్రం వినియోగించుకోవడం గర్వ కారణమని కీర్తించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్మాణంలో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగుల ఎత్తులో అత్యంత సుందర మనోహరంగా తీర్చిదిద్దారని కొనియాడారు. రామ్ సుతార్ తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ప్రశంసించారు.

వారి మరణం, శిల్ప కళా రంగానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. నిండు నూరేళ్ల జీవితాన్ని పరిపూర్ణంగా కొనసాగించి దివంగతులు అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా రామ్ వంజీ సుతార్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఇంత బతుకు బతికి ఏ పార్టీనో చెప్పుకునే దమ్ము లేదు: కేటీఆర్ ఫైర్

హం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే లు, స్పీకర్‌ను చూస్తే జాలేస్తుందంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఆడోళ్లా? మగోళ్లో తెలియడం లేదన్నారు. ఇంత బతుకు బతికి ఏ పార్టీనో చెప్పుకునే దమ్ము లేదంటూ రాజకీయ కండువాలు మార్చిన ఎమ్మెల్యేలపై నిరసన వ్యక్తం చేశారు. పదవి కోసం.. చూరు పట్టుకుని గబ్బిలం లాగా వేలాడినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.

తెలంగాణలో ఇటీవల మూడు దశల్లో పంచాయతీ సర్పంచ్‌ల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. ఇక సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం 117 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. వాటిలో 60 స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకుంది.

# సీఎం రేవంత్‌పై కవిత విమర్శలు

పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అంశంలో అంబేద్కర్‌ది కీలకపాత్ర -ద్రౌపది ముర్ము

కమిషన్ల అంశంలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరిగతిన పరిష్కారం అవసరమని తెలిపారు. నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు.

# 'ఇన్నాళ్లు ఆగాను.. కచ్చితంగా వచ్చి తీరుతుంది',

ఉన్నాయి. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. తన పట్ల అదృష్టం తలుపు తడితే త్వరలోనే మంత్రి పదవి వస్తుందని.. అప్పటి వరకు వేచి చూస్తానని ఆయన అనడం వెనుక అధిష్టానం నుండి ఏదైనా గ్రీన్ సిగ్నల్ వచ్చిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుండి ఇప్పటి వరకు రెండు సార్లు మంత్రి వర్గ విస్తరణ జరిగింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం తెలంగాణ అసెంబ్లీ బలాన్ని బట్టి గరిష్టంగా 18 మంది మంత్రులు ఉండవచ్చు. మొదట సీఎంతో పాటు.. 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మొత్తం సంఖ్య 12 కి చేరింది. తర్వాత సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ ముగ్గురు కొత్త మంత్రులను కేబినెట్‌లోకి తీసుకున్నారు. అందులో.. గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు దక్కాయి.ఆ తర్వాత మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ను మంత్రిగా నియమించడంతో మంత్రివర్గ సంఖ్య 16 కి పెరిగింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఇంకా రెండు ఖాళీలు ఉన్నాయి. ఈ రెండు స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో పోటీ నెలకొంది. రాజగోపాల్ రెడ్డి మొదటి నుంచీ ఈ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఒకే కుటుంబం నుండి ఇద్దరు మంత్రులు ఉండకూడదనే వాదనను రాజగోపాల్ రెడ్డి తిప్పికొడుతున్నారు. క్రికెట్‌లో ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్ ఇద్దరూ దేశం కోసం ఆడలేదా అని ప్రశ్నిస్తూ.. తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉన్నా తనకు పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.పార్టీలో చేరే సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరుతున్నారు. అయితే సామాజిక సమీకరణాలు, జిల్లాల వారీ ప్రాతినిధ్యం దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ రెండు స్థానాలను ఎవరితో భర్తీ చేస్తారనేది సస్పెన్స్‌గా మారింది. తెలంగాణ కేబినెట్‌లో ఇంకా మైనార్టీ వర్గానికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ ఉంది. అలాగే హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల నుండి మంత్రులు లేరు.

ముదిరాజ్ సామాజిక వర్గం నుండి వాకిటి శ్రీహరిని, మాల మరియు మాదిగ వర్గాల నుండి వివేక్, లక్ష్మణ్‌లను తీసుకోవడం ద్వారా ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాల్లో ఒకటి రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తే.. మరొకటి మైనార్టీ లేదా మహిళా కోటాలో వెళ్లే అవకాశం కనిపిస్తోంది. రాజగోపాల్ రెడ్డి ధీమాను చూస్తుంటే.. తదుపరి విస్తరణలో ఆయనకు చోటు ఖాయమనే ప్రచారం జరుగుతోంది. కానీ కాంగ్రెస్ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే మరి.

# ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న మల్లు భట్టి విక్రమార్క

ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆక్షేపించారు. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.అధికారానికి దూరమైన బీఆర్ఎస్ ఎన్ని విమర్శలు చేసినా తాము మరింత ముందుకు వెళతామని ఆయన అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణిని విజయవంతం చేసిన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు.

# మానవత్వం మరిచిన ఆస్పత్రి..

చెందిన ఓ మహిళ కొంతకాలంగా హెర్నియా సమస్యతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో సరైన వైద్యం అందుతుందనే నమ్మకంతో ఆమె నాలుగు రోజుల క్రితం సదరు ఆస్పత్రిలో చేరింది. హాస్పిటల్లో వైద్యులు మహిళకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి, సర్జరీ తప్పనిసరి అని నిర్ధారించారు. ఆపరేషన్ విజయవంతంగా చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కూడా ఇచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు వైద్యుల మాటలను నమ్మి చికిత్సకు అంగీకరించారు. అయితే ఆపరేషన్ ప్రారంభమైన కొంతసేపటికే వైద్యులు ఒక్కసారిగా శస్త్రచికిత్సను నిలిపివేశారు. సరైన పరికరాలు అందుబాటులో లేవని, సర్జరీ కొనసాగించడం సాధ్యం కాదని చెప్పి చేతులెత్తేశారు. శస్త్రచికిత్సను మధ్యలోనే ఆపివేయడంతో బాధితురాలు తీవ్ర శారీరక ఇబ్బందులు పడుతోంది. ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత విషమంగా మారిందని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే సమయంలో వైద్యులు తమ బాధ్యత కాదని, పేషెంట్‌ను వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని నిర్లక్ష్యంగా సూచించారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. ఆపరేషన్‌ను మధ్యలో ఆపేసిన తర్వాత కూడా సరైన వైద్యం అందించకపోవడం, వేరే ఆస్పత్రికి తరలించడంలో సహకరించకపోవడం తీవ్ర అన్యాయమని వారు వాపోయారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులపై వైద్యులు తీవ్ర ఒత్తిడి తెచ్చి ఆస్పత్రి నుంచి బయటకు తీసుకెళ్లాలని బెదిరించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో చేసేదేమీ లేక మహిళా బంధువులు హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగారు. తమ బిడ్డను కాపాడాలని, బాధ్యత లేని వైద్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆస్పత్రి నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే తమ కుటుంబ సభ్యురాలి ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపడతామని పోలీసులు ధైర్యం చెప్పారు. ఆస్పత్రి యాజమాన్యం, వైద్యుల పాత్రపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది.

# కెపిహెచ్ బి కాలనీ మూడు బాగాలుగా విభజించొద్దు జనసేన నాయకులు




**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** జీహెచ్ఎంసీ డివిజన్ల తాజా పునర్విభజనలో భాగంగా కే పి హెచ్ బి కాలనీని మూడు భాగాలుగా విభజించవద్దని డిమాండ్ చేస్తూ నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమకుమార్. శుక్రవారం కేపిహెచ్‌బీ రోడ్ నెంబర్%-%1లోని గాంధీ విగ్రహం వద్ద, జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద నివాస కాలనీల్లో ఒకటైన కేపిహెచ్‌బీ కాలనీని మూడు ముక్కలుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తూ కాలనీ వాసులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై ప్రజలతో కలిసి నిరసనలో పాల్గొని తమ పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ, కేపిహెచ్‌బీ కాలనీని విభజించడం వల్ల పరిపాలన లో గందరగోళం, ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలోను ఇబ్బందులు, అభివృద్ధి కార్యక్రమాల అమలులోను అసమానతలు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కాలనీ ఒకే డివిజన్‌గా కొనసాగితేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని, ప్రజల ఐక్యతను దెబ్బతీయకుండా అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకువస్తూ, కేపిహెచ్‌బీ కాలనీని ఒకే డివిజన్‌గా కొనసాగించేలా శతవిధాల ప్రయత్నాలు చేస్తామని, అదేవిధముగా నియోజక వర్గం లో ఉన్న వివిద డివిజన్లలోని సమస్యలని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని అవసరమైతే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టి తీసుకున్న నిర్ణయాలను జనసేన పార్టీ ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని ఆయన తెలిపారు.కేపిహెచ్‌బీ కాలనీ ప్రజల ఐక్యతను కాపాడుతూ, వారి హక్కుల కోసం పోరాడటం జనసేన పార్టీ బాధ్యతగా కొనసాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ శాంతియుత నిరసన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. అలాగే పెద్ద సంఖ్యలో కేపిహెచ్‌బీ కాలనీ వాసులు, వివిద పార్టీ నాయకులు జనసేన కార్యకర్తలు హాజరై నిరసనను చేశారు.

# తెలుగు ఫిలిం టీవీ డాన్సర్ డాన్స్ డైరెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుమలత దేవిని కలిసిన యాదగిరి, అంజయ్య



**పోచారం డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్లోని అన్నోజిగూడ కు చెందిన తెలంగాణ మాదిగ దండోరా స్టేట్ సెక్రెటరీ ఆఫ్ జనరల్ దార యాదగిరి, ఎమ్మార్పీఎస్ టిఎస్ జనరల్ సెక్రెటరీ గంగారం అంజయ్య, తెలంగాణ టీవీ డాన్సర్ డాన్స్ డైరెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుమలత దేవిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# మయూరి నగర్ సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలను స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి చిన్న సమస్యలను పరిష్కరించామని తెలిపారు. మయూరి నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పన కే ప్రాధాన్యత ఇస్తూ, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో అభివృద్ధి పనులను విడతల వారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# నూతన పాలక వర్గాన్ని సన్మానించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా దేవరుప్పుల మండలం పెద్దమడుర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందిన నూతన సర్పంచ్ పానుగంటి గిరితో పాటు ఉప సర్పంచ్,వార్డు సభ్యులను జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం




**ఘట్కేసర్ డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఎల్బీనగర్ జోన్, ఘట్కేసర్ పరిధిలో శనివారం (20.12.2025) ఘట్కేసర్ ఏఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం 10.00 నుంచి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఎదులబాద్, చందుపట్ల గూడ, కొత్తగూడెం, మరి పెళ్ళగూడెం. మధ్యాహ్నం 14.00 నుంచి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఏదులాబాద్ అగ్రికల్చర్ ఏరియా, సాయంత్రం 16.00 నుంచి 17:00 వరకు యమనంపేట, ఇస్మాయిల్ ఖాన్ కూడా. పోచారం సర్కిల్ పరిధిలో శనివారం (20.12.2025) నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం 10.00 నుంచి 13:00 వరకు అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ఐజి, జైపూర్ కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇంద్ర నగర్ ఓల్డ్ విలేజ్. మధ్యాహ్నం 14.00 నుంచి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు సింగపూర్ టౌన్షిప్ ఏ1 నుండి ఏ 21, ఏ 36 నుండి ఏ 50, సి 4 నుండి సి10 బ్లాక్స్, పల్లవి స్కూల్ ఏరియా. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## నల్లకుంట తండా ఉప సర్పంచ్ గ బానోత్ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం నల్లకుంట తండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో శుక్రవారం వార్డ్ నెంబర్లు ఉప సర్పంచ్ భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు లకవత్ ధన్వ0తి, పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు, సందర్భంగా నూతనంగా ఉప సర్పంచ్ బానోత్ భాస్కర్ కు శాలువాతో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా. ఉప సర్పంచ్ బానోత్ భాస్కర్ మాట్లాడుతూ, నల్లకుంట తండా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని. గ్రామ ప్రజలతో కలిసి మెలిసి ఉంటానని తెలిపారు. నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,గ్రామ ప్రజలకు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు,

## జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు నితిన్ నబీన్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సంపత్



**ఉప్పల్, డిసెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వహణ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ ను డిల్లీ భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తమరి నాయకత్వంలో తెలంగాణలో బీజేవైఎం పతిష్టత కోసం తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలంగాణ సంపత్ నితిన్ నబీన్ కు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు.

## కొత్త పెన్షన్లపై కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..



**నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్ల మంజూరు ప్రక్రియలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఎంతోకాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న బాధితులకు ఊరటనిస్తూ, ప్రతి జిల్లాలో తక్షణమే 200 కొత్త పింఛన్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పింఛన్ల మంజూరు విషయంలో కలెక్టర్లకు తగిన అధికారాలు లేకపోవడంతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే అత్యవసర కేసుల్లో నిర్ణయం తీసుకోవడం కష్టమవుతోందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఈ అంశంపై తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రతి జిల్లాకు 200 కొత్త పింఛన్ల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ పింఛన్లను ప్రధానంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, క్యాన్సర్ రోగులు, దివ్యాంగులు, సర్వం కోల్పోయి ఆపదలో ఉన్నవారికి మంజూరు చేస్తారు. జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి, కలెక్టర్ సమన్వయంతో ఈ పింఛన్లపై నిర్ణయం తీసుకునేలా విచక్షణాధికారం కల్పించారు. పింఛన్ల పంపిణీలో ఎక్కడా రాజకీయం లేకుండా, అర్హతే ప్రామాణికంగా ఉండాలని సూచించారు. సంక్షేమ సంకల్పంపై ప్రశంసల జల్లు ఇక తిరుపతి జిల్లాలో అమలవుతున్న సంక్షేమ సంకల్పం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనలో వచ్చిన విప్లవాత్మక మార్పులను చూసి మెచ్చుకున్నారు. ఈ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని సూచించారు. కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా అభివృద్ధి దిశగా కూడా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తిరుపతి జిల్లాకు ఏకంగా రూ. 96,000 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు సదస్సులో వెల్లడించారు. వీటి ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్టులను వీలైనంత త్వరగా గ్రౌండింగ్ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్పుపై ఎం సి పి ఐ (యు) వ్యతిరేకత

- మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను ఎత్తి వేసేందుకు గాను కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం నిన్న పార్లమెంటు లో ‘ వీబీ జీ రాం జీ’ 2025 పేరుతో బిల్లు తీసుకురావడాన్ని పూర్తిగా వ్యతిరేకించండి
- ఎక్కడిక్కడ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు జరుపండి
- గాధగోని రవి రాష్ట్ర కార్యదర్శి పిలుపు






**నమస్తే హైదరాబాద్:** భారత పార్లమెంటు లో డిసెంబర్ 18 వ తేదీన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతల నుంచి వైదొలగి నిరంకుశంగా వ్యవహరిస్తూ బిల్లు ను ఆమోదించిన తీరు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఎక్కడిక్కడ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు నిలుస్తుంది.

మహాత్మా గాంధీ పేరు తో ఉన్న గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు ను మార్చి “ వీ బీ జీ రాం జీ” పేరు తో ఉపాధి బిల్లు ను పార్లమెంటు లో ప్రవేశ పెట్టింది.

గతంలో 90’/, నిధులు కేంద్ర ప్రభుత్వం మే బడ్జెట్ కెటాయించేది. కానీ కొత్త బిల్లు ప్రకారం 60’/, నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే 40’/, నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఏ పనులు చేయవద్దని పేరుకు 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచుతున్నట్లు బిల్లు లో పెట్టడం పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకం ను దురుద్దేశం రద్దు చేసె కుట్రతో కేంద్ర ప్రభుత్వం అనేక కొరవీలు పెట్టి పార్లమెంటు లో బిల్లు తీసుకుని వచ్చినపుడు అన్ని పార్టీలు ఈ బిల్లు ను జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి గానీ, స్టాండింగ్ కమిటీ కి గానీ పరిశీలనకు పంపాలని కోరినప్పటికీ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్న పట్టించుకోకుండా బిల్లు ను ఆమోదించిన తీరు కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ఎలా నిర్వీర్యం చేయాలనే దృక్పథం తప్ప న్యాయం ధర్మం చట్టం ఏది పట్టించుకోవడం లేదు.

ఈ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరు మార్చి జీ రాం జీ అని పెట్టడం స్వాతంత్ర్య సమరయోధుల ను , ప్రజాస్వామిక సెక్యులరిజం ను రాజ్యాంగ వ్యవస్థలకు తూట్లు పొడవటమే తప్ప మరోటి కాదు.

కేంద్ర ప్రభుత్వం దేశం లో పేదరికం తగ్గింది అని చాటుకోవడానికి ప్రజా సంక్షేమ పథకాలను అన్నింటినీ ఎత్తి వేసే కుట్రలు, పోరాడి సాధించిన హక్కుల ను చట్టాలను రద్దు చేస్తున్న తీరు దేవుడి పేరుతో పేద ప్రజలపై కావిస్తున్న భారాన్ని ప్రజలంతా సమిష్టిగా ప్రతిఘటన చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు నిలుస్తున్నది.

ఒక వైపు జి యస్ టి పేరుతో రాష్ట్రాల నిధులను కేంద్ర ప్రభుత్వం మే కాజేస్తూ, రాష్ట్రాల హక్కులను బుట్టదాఖలు చేస్తూ కనీసం ఉద్యోగుల కార్మికుల నెలసరి వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం లు 40’/, ఉపాధి నిధులు సమకూర్చాలని బిల్లు చేయడం రాష్ట్ర ప్రభుత్వం ల హక్కుల హణనం లో బాగంగా ప్రజలు గుర్తించి ప్రజా ఉద్యమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను నిర్ణయం లకు వ్యతిరేకంగా పోరాడాలి అని పిలుపు నిచ్చారు.

గాదగోని రవి
యంసిపిఐ (యు)
తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

## రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట..!ఒలింపిక్స్ పథకాలే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి

*–ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి*








**ఉప్పల్, డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్):** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో నడుస్తున్న ప్రజా పాలనలో క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారులకు కావాల్సిన ప్రోత్సాహాన్ని కూడా అందిస్తుందన్నట్టుగా చెప్పారు.ఇండియన్ నేవీ డే సెలబ్రేషన్స్ లో భాగంగా ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నాచారం సీడీస్ బిల్డింగ్ లో 5వ కబడ్డీ పోటీలను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి కావాల్సిన ప్రోత్సాహం అందిసస్తూ కావాల్సిన విధంగా తీర్చి దిద్దుతున్నారన్నారు.కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్ ,కృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి ,హెచ్ఆర్ మోహన్ ,రామ్ రెడ్డి, నందికొండ కొండ శ్రీనివాస్ రెడ్డి ,సెంట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి ,ఇందిర స్కూల్ ప్రిన్సిపాల్ అన్వర్ ,రమణ రెడ్డి ,నర్సింగ్ రావు,స్వామి,రమేష్ గౌడ్, వీ రాజు, రాజు రెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి , నెమలి కొండ సునీల్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, శ్రీమంత్ గౌడ్, గొల్లం నరేష్, జి రాకేష్, జి క్రాంతి కుమార్, సిహెచ్ నరేష్, రాజశేఖర్, సాహిద్, షరీఫుద్దిన్, ప్రవీణ్ గౌడ్, మధు గౌడ్, నర్సింగ్ రావు, టోనీ ఫ్రాన్సిస్, రేవంత్, ఉమా, చందు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు దుప్పట్లు పంపిణీ

*–పారిశుద్ధ్య కార్మికులు మట్టిలో మాణిక్యాలు:ఉప్పల్ ఉప కమిషనర్ జి.రాజు*




**ఉప్పల్, డిసెంబర్ 19 ( సూర్య రేఖ):** తెల్లవారుజామున లేచి రోడ్లు ఊడ్చుతూ నగర ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికులు నిజంగా వీర జవాన్లు, వీర వనితలని ఉప్పల్ ఉప కమిషనర్ జి. రాజు అన్నారు. వారు తమ పిల్లలకు మంచి విద్యనందించి ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ ఉప కలెక్టర్ స్థాయికి కూడా చేర్చుతున్నారని ప్రశంసించారు.ఉప్పల్ ఆదర్శనగర్ జనరలిస్ట్ కాలనీలో స్నేహపురి సింహ సేవా సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రాంతంలో ఒక పారిశుద్ధ్య కార్మికురాలు ఉదయం ఉద్యోగం చేస్తూ, సాయంత్రం పిల్లలకు విద్యాబోధన చేయడం అభినందనీయమని అన్నారు. అలాగే ఖమ్మం మున్సిపాలిటీలో మరో కార్మికురాలు ఆరోగ్యం సరిగా లేకున్నా తన కుమారుడిని ఉన్నత చదువులు చదివించి ఉప కలెక్టర్‌గా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. ఇటువంటి వారు మట్టిలో మాణిక్యాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ సింహ సేవా సంఘం సభ్యుడు మనోహర్ రాజు, సంఘ అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి అనిల్ కుమార్, దర్శకులు పుల్లారావు, సుధాకర్ రెడ్డి, సుబ్బారావు, ఎ.వి. ప్రసాద్, సదానందం, మహేశ్, జార్జ్, కళ్యాణ్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కండి..!

## -కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చిన పరమేశ్వర్ రెడ్డి
## -ఉప్పల్ నియోజకవర్గంలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధం కావాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా మనమంతా సిద్ధంగా ఉండాలని పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ లోని మీర్ పేట్- హెచ్ బీ కాలనీ డివిజన్ లో గురువారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన మొదలయ్యాక ఉప్పల్ నియోజకవర్గానికి నిధుల వరద ప్రారంభమైందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు రాక, అభివృద్ధి జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులకు ఢోకా లేకుండా పోయిందన్నారు.
పార్టీ కార్యకర్తలు, నాయకులు కాలనీలలో విస్తృతంగా తిరుగుతూ ప్రజా సమస్యలు గుర్తించి తన దృష్టికి తేవాలని సూచించారు. ఎలాంటి సమస్య అయినా పరిష్కరించేందుకు ఎన్ని కోట్ల నిధులైన నియోజకవర్గానికి తెచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని కార్యకర్తలకు పరమేశ్వర్ రెడ్డి వివరించారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైందన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించిందన్నారు.అతి త్వరలో జిహెచ్ఎంసి లో జరిగే ఎన్నికలలోను ఇంతకంటే మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశం ఉందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య ,శ్రీనివాస్ ముదిరాజ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీత రామ్ రెడ్డి ,విట్టల్ నాయక్ శ్రవణ్ రెడ్డి, రాయని ఉదయ్ కిరణ్, సురేష్ గౌడ్, కృష్ణ నాయక్, మల్లేష్, కాంత రావు, రాజేష్ ఆటో శ్రీను, యదన్న, రహీముదిన్, శ్రవణ్ గౌడ్, సుబ్బు, అనిల్, సమ్మయ్య, బెస్త రమేష్, అప్పారావు, వేణు, మల్లికార్జున్, శ్రీకాంత్ గుప్త, వెంకట్, బాబు, రాజేష్, హర్ష, నాగరాజు, రమేష్, సునీత, రామాలక్ష్మి, రాణి, స్వర్ణ, రజిత, ఎల్లమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పాన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సత్తు శీను నియామకం



**హైదరాబాద్, డిసెంబర్19 ( నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సత్తు శ్రీను ని పాన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమిస్తూ హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్తు శ్రీను మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు చైర్మన్ మాధవ్, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ధన్యవాదాలు తెలియజేశారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని, బాధితులకు అండదండగా ఉంటానని. బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని పేర్కొన్నారు. మా హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి స్వీకరించిన సందర్భంగా సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు సత్తు శీనును సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇన్‌స్టాలో పరిచయమైన కుర్రాడు... పాపం ట్రాన్స్‌జెండర్!




**నమస్తే హైదరాబాద్ :** సోషల్ మీడియా వాడకం పెరిగాక రోజుకో కొత్త తరహా మోసం వెలుగులోకి వస్తోంది. తెల్లారి లేచింది మొదలు రాత్రి పడుకునే దాకా ఇదే పని.. పొద్దున్నే ఫేస్ బుక్, మధ్యాహ్నం మెసేంజర్, సాయంత్రం షేర్ చాట్.. రాత్రికి ఇన్‌స్టాగ్రామ్.. బయటి ప్రపంచంతో పని లేకుండా, సోషల్ మీడియాకు అతుక్కుపోతున్నారు నేటి యువతరంలో చాలా మంది. అందులో వచ్చే ప్రతీదీ నిజమేనని నమ్మేస్తున్నారు. సోషల్ మీడియా మాయలోపడి మోసపోతున్నారు.. ఆనక అసలు విషయం తెలిసీ, లబోదిబోమంటున్నారు.ఉపాధి హామీ కూలీలకు భారీ షాక్.. లక్షల్లో జాబ్ కార్డులు రద్దు.. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఓ ట్రాన్స్‌జెండర్‌కు ఇన్‌స్టాలో పరిచయమయ్యాడో యువకుడు. నువ్వు అందంగా ఉన్నావంటూ మొదలెట్టి.. తన మాటలతో మాయ చేశాడు. నిన్ను ప్రేమించానని.. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. కానీ అవసరానికి వాడుకుని.. ఆ తర్వాత మొహం చాటేశాడు. నెల్లూరు జిల్లా జొన్నవాడలో ఓ ట్రాన్స్‌జెండర్.. ఓ ఆలయ ఉద్యోగిపై దాడి చేశారు. రూ.1500 తీసుకుని తిరిగి ఇవ్వకుండా తనను మోసం చేశాడంటూ ఆలయ ఉద్యోగిపై దాడి చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. స్థానికంగా ఓ ఆలయంలో పనిచేసే ఓ యువకుడు.. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ట్రాన్స్‌జెండర్‌కు పరిచయమయ్యాడు. ఫేక్ అకౌంట్ ద్వారా హిజ్రాకు సందేశాలు పంపించాడు. తాను తిరుపతిలో పనిచేస్తున్నానని నమ్మించాడు. నువ్వు అందంగా ఉన్నావని.. నిన్ను పెళ్లి చేసుకుంటానని బుట్టలోకి దింపాడు. ఆ తర్వాత ఓ రోజు తనకు అర్జంటుగా రూ.1500 డబ్బులు అవసరమయ్యాయని.. వెంటనే పంపిస్తే, రాత్రికల్లా రూ.2 వేలు తిరిగి పంపిస్తానని నమ్మించాడు. దీంతో ఆ ట్రాన్స్‌జెండర్ నిజమేనని నమ్మి.. ఆ యువకుడికి 15 వందలు పంపించారు. అయితే తిరిగి పంపకపోవటంతో .. మోసపోయానని గ్రహించారు. ఆరా తీస్తే.. అతను ఆలయంలో పనిచేసే కుర్రాడని తెలుసుకున్నారు. దీంతో ఆలయం వద్దకు చేరుకున్న ట్రాన్స్ జెండర్ తన వద్ద నుంచి డబ్బులు తీసుకుని మోసగించావంటూ ఆ యువకుణ్ని చితకబాదారు. తన డబ్బు తిరిగి ఇవ్వాలని గొడవ చేశారు. ఈ దృశ్యాలను పక్కనున్న వ్యక్తులు వీడియో తీయగా.. ప్రస్తుతం ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# చిల్కానగర్ డివిజన్ సపరేట్ చేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన ప్రతినిధులు







**ఉప్పల్, డిసెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** చిలుకానగర్ డివిజన్ లో అజ్మత్ నగర్ కాలువ నుంచి కావేరి నగర్ కాలువ రెడ్డి స్మశాన వాటిక వరకు కాలువ హద్దుగా ఉండి చిలుకా నగర్ సపరేట్ డివిజన్ చేయాలని కోరుతూ చిలుకానగర్ వాసులు, కుల సంఘాలు, యూత్ సభ్యులు జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి ఈ విషయమై దానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. చిలుకా నగర్ పేద, మధ్యతరగతి ప్రాంతమని సపరేటు డివిజన్ గా చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి, కుల సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, జల్లి మోహన్, కొంపల్లి రాజు పాల్గొన్నారు.

# చక్రిపురం డివిజన్ పేరు మార్పు ను నిరసిస్తూ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిష్టిబొమ్మ దహనం





**ఉప్పల్, డిసెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** చక్రిపురం డివిజన్ పేరును కుషాయిగూడ డివిజన్‌గా మార్చినందుకు నిరసనగా చక్రిపురం చౌరస్తా వద్ద స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిష్టి బొమ్మను దహనం చేసి 20 కాలనీల వాసులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ చక్రిపురం డివిజన్ గా ప్రభుత్వం ప్రకటించింది కానీ మా 20 కాలనీలో మనోభావాలు దెబ్బతీసి స్థానిక కార్పొరేటర్లు శ్రీదేవి చక్రిపురం డివిజన్ వ్యతిరేకించి కుషాయిగూడ డివిజన్ గా మార్చాలని అధికారులకు వినతిపత్రం అందజేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ఓట్లతో గెలిచి మమ్ములను కించపరుస్తుందని పేర్కొన్నారు.
సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డివిజన్ పేరు మార్పుపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చక్రిపురం సంక్షేమ సంఘం నాయకులు, టీచర్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, సోనియా గాంధీ ఫేజ్%-%1 పేస్టు సంక్షేమ సంఘం నాయకులు, సీతారామ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, గాంధీనగర్ సంక్షేమ సంఘం నాయకులు, మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ది విశ్వ హిందూ పరిషత్ సమావేశము



**నమస్తే హైదరాబాద్ :**, అర్చక పురోహిత జనార్ధన స్వామి దేవాలయ ప్రాంగణంలో కందుకూరు మండల అర్చక పురోహితుల సమావేశం శుక్రవారం జరిగి%శీ%ది. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత కార్యదర్శి పూర్వాంధ్ర విభాగ్ శివ శంకర్ మాట్లాడుతూ హిందువుల సమైక్యత హిందూజాతి ఉన్నతి అర్చకుల పురోహితుల వలన సాధ్యమగునని మతమార్పిడులు, విరోధము, హిందూజాతి సాంస్కృతిక వైభవము, దేవాలయముల కేంద్రంగా హిందూ జాతి మన కొరకు పని చేస్తూ సామాజిక సాంద్రత సాధ్యమవును అని తెలిపారు. దేవాలయములు కేంద్రంగా ఆరోగ్య కేంద్రములు, మానవ వికాస కేంద్రములు ఆధ్యాత్మిక కేంద్రములుగా హిందూ జాతి ఔన్నత్యము అర్చక పురోహితుల ద్వారా అభివృద్ధి జరుగును అని దేవాలయములు స్వయం ప్రతిపత్తి కేంద్రాలుగా, ప్రభుత్వ నియంత్రణ లేని విధంగా ఉండాలని చెప్పారు. దేవాదాయ ధర్మా శాఖ ద్వారా అర్చకులకు రావాల్సిన జీతం సకాలంలో చెల్లించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దివి లింగయ్య నాయుడు విశ్వహిందూ పరిషత్ సదాసక్యులు , మండలంలోని అర్చకులు ,పురోహితులు, మల్లికార్జున శర్మ విభాగ్ సేవ ప్రముఖ్ రమణ కందుకూరు ఖండ కార్యదర్శి పాల్గొన్నారు.

# ‘దొంగాట’పై కదలిక

ఏడాదైనా దోషులపై చర్యలు శూన్యం
ఉద్యోగాల్లోనే కొనసాగుతున్న అనర్హులు
నకిలీ సర్టిఫికెట్ల మంజూరుపై సంవత్సరం క్రితం విచారణ పూర్తి
అంతా వాస్తవమేనని తేల్చిన విచారణాధికారి
ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారి తొలగింపులో జాప్యం
కఠిన చర్యలు తీసుకుంటామని శాప్ చైర్మన్ ప్రకటన




**నమస్తే హైదరాబాద్ : డిసెంబరు 19** అర్హులైన క్రీడాకారులలో చిగురించిన ఆశలుఒంగోలు, కార్పొరేషన్, క్రీడా సంఘాల ముసుగులో అక్రమాలకు పాల్పడిన వారిపై ఎట్టకేలకు చర్యలకు రంగం సిద్ధమైంది. నకిలీ సర్టిఫికెట్లు జారీచేసి అర్హులకు అన్యాయం చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని శాప్ చైర్మన్ రవినాయుడు ప్రకటించారు. రాష్ట్రంలోనే ఒంగోలులో ఈ అక్రమాలు ఎక్కువ జరిగినట్లు గుర్తించామని ఆయన చెప్పారు. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ పేరుతో కొందరు వ్యక్తులు క్రీడా సర్టిఫికెట్‌లను మెడికల్ విద్యార్థులకు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల అభ్యర్థులకు అమ్ముకు న్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని గత బుధవారం ఒంగోలు వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దీంతో ఆ వ్యవహారం క్రీడావర్గాల్లో చర్చనీయాంశమైంది. క్రీడా సంఘం ముసుగులో కొందరు ఉద్యోగులు నకిలీ సర్టిఫికెట్‌లు మంజూరు చేయగా, వాటి సాయంతో అనర్హులైన వారు ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన విషయం తెలిసిందే. ఈ నకిలీ బాగోతాన్ని గత ఏడాది ఆగస్టు 8న ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. అర్హుడైన తనకు అన్యాయం జరిగిందంటూగురవారెడ్డిపాలెంకు చెందిన అనిల్‌కుమార్ అనే క్రీడాకారుడు అప్పటి కలెక్టర్ తమీమ అన్సారియాకు ఫిర్యాదు చేయడంతో డొంక కదిలింది. అనిల్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ద్వారా ప్రచురితమైన ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత రాతపరీక్షలో పాసై స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్ సమర్పించారు. ఆన్‌లైన్‌లో పరిశీలించగా, ఆ వెబ్‌సైట్‌లో తనకన్నా ముందు చింపిరెడ్డి కొండారెడ్డి అనే వ్యక్తి నకిలీ సర్టిఫికెట్‌తో అర్హత పొంది ఉన్నారని అనిల్ గుర్తించారు. కొండారెడ్డి గురించి విచారణ చేయగా, సదరు వ్యక్తి సీనియర్స్ నేషనల్స్ పోటీలకు హాజరుకాకుండానే సర్టిఫికెట్ పొందినట్లు తేలింది. ప్రస్తుతం కొండారెడ్డి వలేటివారిపాలెం గ్రామసచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా కొనసాగుతున్నారు.ఇదిలా ఉండగా అనంతపురం జిల్లాకు చెందిన మిథున్‌కుమార్, సాయి, ప్రకాశం జిల్లాకు చెందిన కె.వంశీ తదితరులు నకిలీ సర్టిఫికెట్‌లు సమర్పించారని వ్యాయామోపాధ్యాయుల సంఘం ఆరోపించింది. దీనిపై విచారణ చేపట్టాలని అప్పట్లో ర్యాలీలు కూడా నిర్వహించింది. అంతేకాకుండా జాతీయ పోటీలలో దొంగాట జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. వాస్తవానికి జట్టులో పేరు ఉన్న వారే పోటీలో పాల్గొనాలి. అయితే సాఫ్ట్‌బాల్ పోటీలలో అలాకాకుండా పేరు ఒకరిది. ఆడేది ఒకరు ఉండటం వలన అర్హులకు అన్యాయం జరిగిందని పలువురు క్రీడాకారులు వాపోయారు.

విచారణలో విస్తుపోయే అంశాలు

అనిల్ ఫిర్యాదుపై స్పందించిన అప్పటి కలెక్టర్ నకిలీ వ్యవహారంపై విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు (భూసేకరణ) అప్పటి స్పెషల్ కలెక్టర్ కె.ఝాన్సీలక్ష్మిని నియమించారు. ఆమె జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ, ప్రభుత్వ గురుకుల పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు బొడ్డు సుబ్బారావు, అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సెక్రటరీ, సీఈ సి.నాగేంద్ర, సి.వెంకటేశ్వర్లుతోపాటు నకిలీ సర్టిఫికెట్‌తో పశుసంవర్ధక శాఖలో ఉద్యోగం పొందిన చింపిరి కొండారెడ్డిని విచారించారు. అప్పట్లో 35 అంశాలపై రెండు నెలలపాటు జరిగిన విచారణలో అధికారులు విస్తుపోయే అంశాలను గుర్తించినట్లు సమాచారం. ప్రకాశం జిల్లాతోపాటు, గుంటూరు, అనంతపురం, ఇతర జిల్లాలలో నీట్ పరీక్ష పాసై, ఎంబీబీఎస్ సీటు కోసం రిజర్వేషన్ కోసం స్పోర్ట్స్ కోటా కింద కొందరు విద్యార్థులకు నకిలీ సర్టిఫికెట్‌లు ఇచ్చినట్లు తేలింది. దీనిపై సమగ్ర నివేదికను ఝాన్సీరాని కలెక్టర్‌కు నివేదించారు.దీంతో సాఫ్ట్‌బాల్ సంఘం పేరుతో అర్హులకు అన్యాయం జరిగిందని గుర్తించారు. ఈ మేరకు నకిలీ సర్టిఫికెట్‌లతో ఉద్యోగం పొందిన వారిని తొలగించడంతోపాటు, మంజూరు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అప్పటి కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం. అవసరమైతే సీఐడీ విచారణ చేయాలని సూచించినట్లు తెలిసింది. అయితే విచారణ పూర్తయిఏడాది దాటినా నేటికీ నకిలీ క్రీడా సర్టిఫికెట్‌ల ముఠాపై ఎలాంటి చర్యలు లేకపోవడంపై క్రీడాకారుల నుంచి విమర్శలొచ్చాయి. అయితే శాప్ చైర్మన్ ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించడంతో త్వరలో చర్యలు ఉంటాయని క్రీడాకారులు ఆశతో ఉన్నారు.

## దుగరాజపట్నంలో మెగా షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌కు సీఎం చంద్రబాబు కేంద్రానికి విన్నవించారు

**నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో ఇటీవల జరిగిన భేటీలో ముఖ్యమైన అంశాలను చర్చించారు. తిరుపతి జిల్లాలోని దుగరాజపట్నం ప్రాంతంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ మరియు షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర మారిటైమ్ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు భారీ పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ క్లస్టర్ ద్వారా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.
రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన 3,488 ఎకరాల భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అంతేకాకుండా, టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ కూడా ఇప్పటికే సిద్ధమై ఉందని ఆయన తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా ప్రాజెక్టును వెంటనే ప్రారంభించేందుకు కేంద్రం సహకారం అందించాలని విన్నవించారు. దీనితో పాటు, ‘చిప్ టు షిప్’ విజన్‌లో భాగంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలపరచడం ద్వారా రాష్ట్రాన్ని మారిటైమ్ హబ్‌గా తీర్చిదిద్దే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అదనంగా, రాష్ట్రంలో ఫేజ్-1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులకు సంబంధించి చంద్రబాబు మంత్రిని కోరారు. ఈ పనులకు మొత్తం రూ. 1,361.49 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ హార్బర్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మెగా క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్







**ఉప్పల్, డిసెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ ఎస్ వై సి గ్రౌండ్స్ లో ఐనోస్ చర్చి పాస్టర్ సి.హెచ్.ఎస్.రాజు ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన మెగా క్రిస్మస్ సంబరాల్లో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని క్రైస్తవ సోదర,సోదరీమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావం, త్యాగం వంటి విలువలను గుర్తు చేస్తుందని, యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని ఆమె అన్నారు. అన్ని మతాలు మానవత్వం, ఐక్యతను చాటుతాయని, మల్లాపూర్ డివిజన్లో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా అభివృద్ధి దిశగా సాగాలని ఆకాంక్షించారు.

# రామంతాపూర్ డివిజన్‌లోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తాం: కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు





**ఉప్పల్, డిసెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఉన్న అన్ని పార్కులను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తెలిపారు. శుక్రవారం ప్రగతి నగర్‌లో ఉన్న మూడు పార్కుల్లో ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్‌లు, వృద్ధులకు సిటౌట్లు, మురుగుదొడ్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పార్కులను మరింత ఆహ్లాదకరంగా, ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి. నాగమణి, ఏ.ఈ. మౌనిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, కాలనీ అధ్యక్షుడు ఆర్రోజ్, కృష్ణమూర్తి, దామోదర కామేశ్వర రావు, దేవ,ప్రవీణ్ గౌడ్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# కాలభైరవ స్వామి దేవాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు






**ఉప్పల్, డిసెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయం లో శుక్రవారం అమావాస్య సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, ఉప్పల్ డివిజన్ నాయకులు ఆకుల మహేందర్, జెట్టా కిషోర్, రామ్ రెడ్డి, అన్య బాలకృష్ణ కడిగే శేఖర్, పంగా మహేందర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహామాయి దేవాలయంలో ఘనంగా అమ్మవారి కి విశేష పూజలు, అన్నప్రసాద వితరణ



**ఉప్పల్, డిసెంబర్ 19 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో మార్గశిరా మాస అమావాస్య సందర్భంగా శుక్రవారం అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి,బిక్షపతి, రాజగోపాల చారి, శ్రీనివాస్,మధు, పవన్,చోల్లేటి శ్రీనివాస్,శ్రీధర చారి, పలేర్ల గోపి,శ్రీనివాస్ శర్మ,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,బజార్ జగనాథ్ గౌడ్,కృష్ణరెడ్డి, పాలకూర్ల ప్రవీణ్,కృష్ణ రెడ్డి,జగన్, ఏసూరి యాదగిరి,పూడూర్ కృష్ణ రెడ్డి, నవీన్,ముదుగొండ రావి,శ్రీనివాస్,గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి, రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,బూతుకూరి సాయి కుమార్ గౌడ్,నవీన్ గౌడ్, పాపయ్యగౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,లక్ష్మణ్,



సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# మాజంలో మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు



**నమస్తే హైదరాబాద్ :** సమాజంలో మనం ఆశించే మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. రాజకీయాలపై ఆసక్తి ఉన్న యువతకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన 'హలో లోకేశ్' ముఖాముఖి కార్యక్రమంలో ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా స్పందించారు.యువత రాజకీయాల్లోకి రావాలని మీరు అంటున్నారు. మరి మీరు నాకు మెంటర్‌గా వ్యవహరిస్తారా అని కిరణ్ అనే విద్యార్థి లోకేశ్ ను నేరుగా ప్రశ్నించారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి, మేం కచ్చితంగా యువతను రాజకీయాల్లోకి ఆహ్వానిస్తున్నాం. నీ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత తప్పకుండా నీకు మెంటర్‌గా ఉంటాను. నీ ఫోన్ నంబర్ ఇవ్వు" అని చెప్పడంతో సభ చప్పట్లతో మార్మోగింది.ఈ సందర్భంగా ఇతర విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేశ్ ఓపికగా సమాధానమిచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వచ్చే జనవరి నెలలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు అకడమిక్స్‌ను పరిశ్రమలతో అనుసంధానిస్తున్నామని, రాష్ట్రంలో 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని తెలిపారు. విద్యార్థులు ఇంటర్వ్యూలకు ఎలా సిద్ధం కావాలో తెలియజేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందుబాటులోకి తెచ్చేందుకు 'నైపుణ్యం' పేరుతో ప్రత్యేక పోర్టల్ తీసుకొస్తున్నామని వివరించారు.మహిళల గౌరవంపై ఓ విద్యార్థిని అడిగిన ప్రశ్నకు లోకేశ్ భావోద్వేగంగా స్పందించారు. "మా అమ్మగారిని అవమానించినప్పుడు నేను పడిన బాధ ఇంతాఇంతా కాదు. అందుకే మహిళల గౌరవం అనేది ఓ ఉద్యమంలా మారాలి అని అన్నారు. కేజీ నుంచి పీజీ వరకు మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాల్లో మార్పులు తెస్తామని, ప్రతి శనివారం నైతిక విలువలపై తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారిని సలహాదారుగా నియమించుకున్నామని గుర్తుచేశారు.ప్రతి విద్యార్థికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్‌ను ఉచితంగా అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. తాను ఎక్కువగా జెమినై వినియోగిస్తానని, దానినే విద్యార్థులకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కళాశాలల్లో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వ్యక్తిగత, సామాజిక, కెరీర్‌కు సంబంధించిన పలు అంశాలపై మంత్రిని ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు.



# పెద్ది నెగిటివ్ టాక్..

కుర్ర హీరో విశ్వక్ సేన్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన సినిమాల గురించి పక్కన పెడితే.. విశ్వక్ కు కొంచెం కోపం ఎక్కువ. దీనివలన ఎన్నోసార్లు ఈ హీరో వివాదాలపాలైన విషయం కూడా విదితమే. ముఖ్యంగా రివ్యూయర్లతో గొడవపడి.. రచ్చ కూడా చేశాడు. ఆ తరువాత అతని సినిమాలపై వచ్చే రివ్యూలను చూడడం మానేశాడో.. లేక పట్టించుకోవడం లేదో తెలియదు కానీ, మధ్యలో మాత్రం సైలెంట్ అయ్యాడు. ఇక తాజగా మరోసారి విశ్వక్.. రివ్యూయర్లపై మండిపడ్డాడు. తాజాగా కొంతమంది రివ్యూయర్లు సినిమాల గురించి ఒక యాప్ లో మాట్లాడుకుంటున్నారు. అందులో పూలచొక్కా పేరుతో రివ్యూలు చెప్పే నవీన్ .. పెద్ది సినిమా గురించి నెగిటివ్ గా చెప్పడం మొదలుపెట్టాడు. పెద్ది స్టోరీ మీకు తెలుసా.. నాకు తెలుసు. కానీ, నేను చెప్పను.. మొన్నే నా మీద కేసు వేశారు అని చెప్పాడు. దానికి మిగతావాళ్ళు స్టోరీ వద్దు కానీ, సినిమా ఎలా ఉంటుందో మాత్రం చెప్పు అంటే.. ఏంటి ఈ స్టోరీతో ఇలాంటి సినిమా తీసావా.. మళ్లీ చికిరి గీకిరి అని పెట్టి' అంటూ చెప్పుకొచ్చాడు.ఇక పూల చొక్కా నవీన్ చెప్పిన మాటలు విన్న కొంతమంది అదేంటి ఇలా చెప్పాడు. సినిమా బాలేదేమో అంటూ నెగిటివ్ టాక్ ను స్ప్రెడ్ చేయడం మొదలుపెట్టారు. ఇక ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాజాగా ఈ వీడియోపై విశ్వక్ సేన్ ఫైర్ అయ్యాడు. అతను ఒక పరాన్నజీవి అని, సినిమాపైనే తింటూ.. అందులో ఉమ్మి వేసేరకం అంటూ మండిపడ్డాడు. ' అలాంటి వాడిని సినిమాకు పట్టిన పరాన్నజీవి అని పిలవడం సమంజసం కాదా? అతను ఈ పరిశ్రమ నుండి ప్రయోజనం పొందుతున్నాడు. దాని ద్వారా తనను, తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు, అయినా కూడా ఒక సినిమా విడుదల కాకముందే దాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇది తాను తినే పళ్లెంలోనే ఉమ్మినట్లు ఉంటుంది' అంటూ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం విశ్వక్ పోస్ట్ వైరల్ గా మారింది. నెటిజన్స్ సైతం విశ్వక్ కు మద్దతు తెలుపుతున్నారు.

# ఏపీలో లక్షల్లో ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డుల రద్దు

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ కూలీలకు భారీ షాక్. ఏపీలో ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు భారీగా రద్దయ్యాయి. 2025 -26 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో సుమారుగా 18.38 లక్షల జాబ్ కార్డులు రద్దయ్యాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే ఎక్కువగా జాబ్ కార్డులు రద్దు కావటం గమనార్హం. ఇక అక్టోబర్ 10 నుంచి నవంబర్ 14 మధ్య కాలంలో ఏపీలో 11.07 లక్షల జాబ్ కార్డులు రద్దైనట్లు అధికారులు వెల్లడించారు. కేవలం ఐదు వారాల వ్యవధిలోనే 11 లక్షల జాబ్ కార్డులను అధికారులు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించారు. ఈ ఐదు నెలల కాలంలో దేశవ్యాప్తంగా 16.31 లక్షల జాబ్ కార్డులు రద్దు కాగా.. అందులో 11 లక్షలు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవి కావటం గమనార్హం. దేశవ్యాప్తంగా రద్దు అయిన కార్డులలో 68 శాత ఏపీవే.

మరోవైపు ఈ ఐదు నెలల కాలంలో మిగతా రాష్ట్రాలలో కనీసం లక్ష జాబ్ కార్డులు కూడా రద్దు కాలేదు. కానీ ఏపీలో మాత్రం ఈ సంఖ్య 11 లక్షలుగా ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ తర్వాత తెలంగాణ రెండో స్థానంలో ఉంది. తెలంగాణలో 95,084, ఒడిశా 80,896, జమ్మూకశ్మీర్ 79,070 జాబ్ కార్డులు రద్దైనట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం రూ. 7,707.21 కోట్లు విడుదల చేసింది.

మరోవైపు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉంటోంది. అందులో భాగంగా ప్రతి మూడు



నెలలకు ఓసారి జాబ్ కార్డులపై సమీక్షిస్తుంటారు. కొత్త జాబ్ కార్డుల జారీతో పాటుగా చనిపోయినవారు. చాలా రోజుల నుంచి పనిచేయని వారు, వలస పోయినవారి జాబ్ కార్డులను తొలగిస్తూ ఉంటారు. ఇక ఈ మధ్య కాలంలో జాబ్ కార్డులకు ఈ కేవైసీ కూడా తప్పనిసరి చేయటంతో.. భారీగా జాబ్ కార్డులు రద్దైనట్లు తెలుస్తోంది. మరోవైపు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ లెక్కల ప్రకారం.. ఏపీలో 51 లక్షల కుటుంబాలు.. 90 లక్షలమంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద నమోదు చేసుకున్నారు.

# చంద్రబాబుపైనే ఆశలు జిల్లాలో అధ్వానంగా రహదారులు



## అభివృద్ధికి నోచుకోని సాగునీటి వనరులు
## మూతపడిన సహకార చక్కెర కర్మాగారాలు
## గత ప్రభుత్వ నిర్వాకంతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం
## నేడు సీఎం చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో పారిశ్రామికంగా శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఏడాదిన్నర కాలంలోనే సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. వీటిల్లో కొన్ని పరిశ్రమలు, కంపెనీలకు శంకుస్థాపనలు జరగ్గా, మరికొన్నింటికి సంబంధించి ఎంవోయూలు పూర్తయ్యాయి. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటు పనులు జోరుగా సాగుతున్నాయి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటవుతున్నాయి. అనకాపల్లి-అచ్యుతాపురం మధ్య నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. అయితే జిల్లాలో అత్యంత దారుణంగా వున్న బీఎన్ రోడ్డుకు ఇంతవరకు మోక్షం కలగలేదు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సాగునీటి వనరుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. సహకారం రంగంలోని నాలుగు షుగర్ ఫ్యాక్టరీల్లో మూడింటిని గత వైసీపీ ప్రభుత్వం మూసివేయగా, మిగిలిన గోవాడ ఫ్యాక్టరీ ఈ ఏడాది మూతపడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. అధ్వానంగా వున్న సాగునీటి వనరులు, రహదారుల అభివృద్ధికి నిధుల కేటాయింపుపై, సహకార చక్కెర ఫ్యాక్టరీల పునరుద్ధరణ, గోవాడ చెరకు రైతులకు, కార్మికులకు బకాయిల చెల్లింపుపై సీఎం హామీలు ఇస్తారని జిల్లా వాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

అధ్వానంగా రహదారలు జిల్లాలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. వీటిలో చాలా వరకు గత ఏడాది 'పల్లె పండుగ' పేరుతో మరమ్మతు పనులు చేపట్టినప్పటికీ ఈ ఏడాది వర్షాకాలంలో పాడైపోయి, పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క ఏడాది కూడా రహదారుల గురించి పట్టించుకోకపోవడమే ఈ దుస్థితికి కారణమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రహదారులు బాగుపడతాయని ప్రజలు ఆశించారు. గత ఏడాది పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రహదారులకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, గోతులను చాలా వరకు పూడ్చారు. అయితే ఈ ఏడాది ఆగస్టు నుంచి అక్టోబరు వరకు కురిసిన భారీ వర్షాలతో రహదారులు ఛిద్రమై గోతులు మళ్లీ ప్రత్యక్షం అయ్యాయి. ఇక ఆర్అండ్‌బీ పరిధిలోని అనకాపల్లి- వెంకన్నపాలెం, సబ్బవరం మండలం లింగాలతిరుగుడు నుంచి వెంకన్నపాలెం, చోడవరం, వడ్డాది మీదుగా రోలుగుంట వరకు బీఎన్ రోడ్డు, వడ్డాది- పాడేరు రోడ్డులో వి.మాడుగుల మండల పరిధిలో, అడ్డరోడ్డు- నర్సీపట్నం రహదారిలో కోటవురట్ల మండంలోని ఇందేశమ్మవాక ప్రాంతంలో పూర్తిగా ఛిద్రం అయ్యాయి. వర్షం కురిస్తే గోతుల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. వర్షాలు లేకపోతే దుమ్ము, ధూళి ఎగిసి పడుతున్నది.

కదలిక లేని ఉత్తరాంధ్ర సుజల స్రవంతిసుమారు ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాల ప్రజలకు తాగునీరు అందించడానికి రూపకల్పన చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది. అనకాపల్లి జిల్లాలో కాలువ తవ్వకం కోసం సుమారు మూడు వేల ఎకరాలను సేకరించాల్సి ఉండగా ఇంతవరకు 1,850 ఎకరాల సేకరణ మాత్రమే జరిగింది. టీడీపీ గతంలో అధికారంలో వున్నప్పుడు తాళ్లపాలెం వద్ద చేపట్టిన కొద్దిపాటి పనులు మినహా, గత ఎడేళ్లకాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.నత్తనడకన పోలవరం ఎడమ కాలువ పనులుపోలవరం ఎడమ కాలువ పనులు సైతం గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా పడకేశాయి. ఐదేళ్ల కాలంలో ఒక్క తట్ట మట్టి కూడా తవ్వలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఏడాది వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. ఎట్టకేలకు ఇటీవల పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో ఆరో ప్యాకేజీ కింద 111వ కిలోమీటరు నుంచి 136 కిలో మీటర పనులు మొదలయ్యాయి. అయితే అనుకున్నంత వేగంగా సాగడంలేదు. ఇక ఏడో ప్యాకేజీలో దార్లపూడి నుంచి కశింకోట మండలం తాళ్లపాలెం వరకు పనులు నత్తనడకన సాగుతున్నాయి. షుగర్ ఫ్యాక్టరీలకు 'సహకార'ం లభించేనా!జిల్లాలో ఏడేళ్ల క్రితం వరకు సహకార రంగంలో నాలుగు షుగర్ ఫ్యాక్టరీలు వుండేవి. వీటిలో తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ ఫ్యాక్టరీలను గత వైసీపీ ప్రభుత్వం మూసివేయించింది. చోడవరం షుగర్ ఫ్యాక్టరీని గత ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోకపోవడంతో పీకల్లోతు నష్టాల్లోకి కూరుకుపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి మరింత దిగజారింది. చెరకు రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించలేక ఈ ఏడాది క్రషింగ్ జరపలేమంటూ యాజమాన్యం చేతులెత్తేసింది. గోవాడలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామన్న కూటమి ప్రజాప్రతినిధుల హామీలు ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. దీంతో ఈ షుగర్ ఫ్యాక్టరీ భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైంది. సీఎం చంద్రబాబునాయుడు గోవాడతోపాటు మిగిలిన షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ, ఇథనాల్ ప్లాంట్ల ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇస్తారని చెరకు రైతులు, ఫ్యాక్టరీల కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం జిల్లా పర్యటనకు రానున్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా కశింకోట మండలం తాళ్లపాలెంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11.15 గంటలకు తాళ్లపాలెం చేరుకుంటారు. ఇక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలకు చేరుకుంటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కొద్దిసేపు సమావేశమై మాట్లాడతారు. 11.45 గంటల నుంచి 11.55 గంటల వరకు తాళ్లపాలెం గ్రామస్థులతో మాట్లాడి పారిశుధ్య పనుల గురించి చర్చిస్తారు. అనంతరం బంగారయ్యపేటలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శిస్తారు. 12.35 గంటల వరకు 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటారు. 12.35 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి తాళ్లపాలెంలోని ప్రైవేటు లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారు. 1.10 గంటల నుంచి 2.50 గంటల వరకు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 2.55 గంటల నుంచి 4.20 గంటల వరకు ఉగ్గినపాలెం గ్రామ టీడీపీ క్యాడర్‌తో, పార్టీ ముఖ్యనేతలతో, నక్కపల్లి మండలం రాజయ్యపేట మత్స్యకారులతో సమావేశమవుతారు. 4.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 4.40 గంటలకు అనకాపల్లి జలగలమదుం జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో జాతీయ రహదారి డబుల్ ట్రంపెట్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

# శాస్త్రీయ దృక్పథంతో ప్రాజెక్టులు రూపొందించాలి



**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 19: విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని శాస్త్రీయ దృక్పథంతో ప్రాజెక్టులు తయారు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు సమీపంలోని సాయిబాబా సెంట్రల్ స్కూలులో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను మేయర్ గంగాడ సుజాతతో కలిసి జేసీ ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు తయారుచేసిన 300 ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. వాటిని సందర్శించిన జేసీ గోపాలకృష్ణ వాటికి సంబంధించిన అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకోవడంతో వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో కూడా ప్రాజెక్టులు తయారుచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి రేణుక అధ్యక్షతన జరిగిన సభలో జేసీ మాట్లాడుతూ ప్రాజెక్టుల తయారీలో విద్యార్థుల ఆలోచనాశక్తిని, సృజనాత్మకతను అభినందించారు. స్థానిక సమస్యలకు స్థానికంగా పరిష్కారాలు కనుగొనే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు, మార్కాపురం ఉపవిద్యాధికారులు ఎ.చంద్రమౌళీశ్వర్, ఎం.శ్రీనివాసులు, డీసీఈబీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్, ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబు, ఒంగోలు అర్బన్ తహసీల్దార్ పిన్నిక మదుసూదన్‌రావుతోపాటు పలు మండలాల విద్యాధికారులు, హెచ్ఎంలు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఒంగోలు నగరంతోపాటు సమీప మండలాల్లోని విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

# చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



**నమస్తే హైదరాబాద్ :** ఉలవపాడు మండలంలోని కరేడు పంచాయతీలో ఉన్న ఆకుతోట సంఘం ను సీఐ ఎస్కే అన్వర్ భాష శుక్రవారం సందర్శించారు. గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులు అందరికీ సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోక్సో, రోడ్డు భద్రత , బిఎన్ఎస్చట్టాల గ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ గ్రామ సభకు దాదాపు 200 మంది హాజరయ్యారు.

# చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టబోమని లోకేశ్ హెచ్చరిక



**నమస్తే హైదరాబాద్ :** చట్టాన్ని ఉల్లంఘించి గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు బాగా తెలుసని ఏపీ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఈరోజు రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ టీడీపీని భూస్థాపితం చేస్తామన్న వారి కలలు నెరవేరలేదని, ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ మరో వందేళ్లు బలంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు.టీడీపీలో 'అలక' అనే ఒక జబ్బు ఉందని, దానిని వీడాలని కార్యకర్తలకు సూచించారు.ఎమ్మెల్యేపై అలగడం కంటే, ఆయనతో పోరాడాలి. నాలుగు గోడల మధ్య తప్పులను సరిదిద్దాలి అని హితవు పలికారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలని, ఇక్కడ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును అన్యాయంగా జైల్లో పెట్టి వేధించారని లోకేశ్ ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని, నా తల్లిని కూడా అవమానించారు, ఆ విషయాలన్నీ నేను గుర్తుంచుకున్నాను అని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించినప్పుడు రాజమండ్రి కార్యకర్తలు తమ కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి 164 స్థానాల్లో చారిత్రక విజయం సాధించిందని కొనియాడారు.

# జనసేన ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశాలు



**నమస్తే హైదరాబాద్ :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. శుక్రవారం నుంచి ఆయన పార్టీ శాసనసభ్యులతో వన్ టూ వన్ భేటీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశాల పరంపర మండలి బుద్ధప్రసాద్‌తో మొదలైంది.ఈ సమీక్షల్లో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకోనున్నారు. అదేవిధంగా, నియోజకవర్గాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చిస్తారు.ఈ రోజు మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీకృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేశ్ బాబు, సుందరపు విజయ్ కుమార్ లతో ఆయన ముఖాముఖి భేటీ అవుతారు.

# వరద జలాలపై హక్కు ఏపీదే: మంత్రి నిమ్మల



**నమస్తే హైదరాబాద్ :** ఏటా 4వేల టీఎంసీల గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు ఢిల్లీలో మీడియాతో పేర్కొన్నారు. వరద జలాలపై హక్కు కింది రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కే ఉంటుందన్నారు. పోలవరంపై 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా రద్దు చేయాలన్నారు. కెనాల్‌ల సామర్థ్యం 17వేల క్యూసెక్కులకు పెంచాలని, ఆ అదనపు వ్యయాన్ని ప్రాజెక్టు ఖర్చులో చేర్చాలన్నారు. గోదావరి జలాలపై ట్రెబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు.

# కేంద్ర మంత్రి సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ

## దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌కు సాయం చేయాలని వినతి

**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులైన దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి కేంద్ర సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.'చిప్ టు షిప్' విజన్‌లో భాగంగా రాష్ట్రంలో షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం 3,488 ఎకరాల భూమి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని, టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ కూడా పూర్తయిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును త్వరితగతిన ఆమోదించాలని కోరారు.అనంతరం రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి అవసరమైన నిధుల గురించి చర్చించారు. ఫేజ్-1లో భాగంగా జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడలో రూ.1361.49 కోట్లతో పనులు చేపట్టగా, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. కేంద్రం నుంచి కేవలం జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే రూ.138.29 కోట్లు అందాయని, మిగిలిన మూడు హార్బర్లకు సాయం అందలేదని వివరించారు.ఫేజ్-1 పనులు పూర్తి చేయడానికి ఇంకా రూ.440.91 కోట్లు అవసరమని, ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద మరో రూ.150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.590.91 కోట్లు



సహాయంగా అందాల్సి ఉందని చంద్రబాబు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దేశంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి కేంద్రం అమలు చేస్తున్న విధానాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రైళ్లకు సంక్రాంతి తాకిడి ప్రధాన రైళ్లలో నో బెర్త్



**పండుగ ముందు విశాఖ నుంచి హౌరా, చెన్నై, బెంగళూరు వెళ్లే రైళ్లకు, తరువాత సికింద్రాబాద్ వైపు నడిచే రైళ్లకు కనీసం టికెట్ కూడా లభించని పరిస్థితి**

**ప్రత్యేక రైళ్లలో కూడా**

**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నం, డిసెంబరు 19 సంక్రాంతి సమయంలో ప్రధాన రైళ్లలో బెర్త్ లభించడం గగనంలా ఉంది. పండుగకు ముందు సికింద్రాబాద్ నుంచి విశాఖ వచ్చే రైళ్లకు, తరువాత ఇక్కడ నుంచి సికింద్రాబాద్ వెళ్లే రైళ్లకు తీవ్ర డిమాండ్ ఏర్పడి రిగ్రెట్ (టికెట్ బుక్ చేసుకోలేని పరిస్థితి) కనిపిస్తోంది. దూర ప్రాంతాల నుంచి విశాఖ మీదుగా నడిచే కోణార్క్, ఫలక్‌నుమా, ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకూ జనవరి 22 వరకూ డిమాండ్ ఏర్పడింది. అదేవిధంగా పండుగ ముందు విశాఖ మీదుగా హౌరా, చెన్నై, బెంగళూరు వెళ్లే రైళ్లలో బెర్త్ లభించే పరిస్థితి లేదు.

18న అన్ని రైళ్లకు రిగ్రెట్

పండుగ ముగిసిన తర్వాత అత్యధిక శాతం తిరుగు ప్రయాణికులు ఆదివారం (18న) తిరుగు ప్రయాణమవుతారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్, చర్లపల్లి, మహబూబ్‌నగర్ వెళ్లే అన్ని ప్రధాన రైళ్లకు జనవరి 18న రిగ్రెట్ ఏర్పడింది. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు దువ్వాడ మీదుగా చర్లపల్లికి నడుపుతున్న ప్రత్యేక రైళ్లలో కూడా జనవరి 18, 19న బెర్తులు నిండిపోయాయి.

ప్రతి ఆది, సోమ, శుక్రవారం విశాఖ మీదుగా నడిచే సంబల్‌పూర్-నాందేడ్ ఎక్స్‌ప్రెస్ (20809)కు జనవరి 16, 18, 19 తేదీల్లో రిగ్రెట్ ఏర్పడగా 23న నిరీక్షణ జాబితా నెలకొంది. ప్రతి మంగళ, బుధ, శనివారాల్లో అందుబాటులో ఉన్న విశాఖ-నాందేడ్ ఎక్స్‌ప్రెస్ (20811)కు జనవరి 17న రిగ్రెట్, 20, 21 తేదీల్లో నిరీక్షణ జాబితా ఉంది. ప్రతి ఆది, మంగళ, గురువారాల్లో విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు నడిచే దురంతో ఎక్స్‌ప్రెస్‌కు జనవరి 18న రిగ్రెట్, 20న నిరీక్షణ జాబితా ఉంది. విశాఖ-సికింద్రాబాద్ ఏసీ ఎక్స్‌ప్రెస్ (12783)కు జనవరి 18న రిగ్రెట్ కాగా భువనేశ్వరి నుంచి బయలుదేరే విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు (17015) జనవరి 15 నుంచి డిమాండ్ ఏర్పడింది.

ప్రత్యేక రైళ్లలో బెర్తులు ఫుల్

దువ్వాడ మీదుగా శ్రీకాకుళం రోడ్డు, అగర్తల నుంచి చర్లపల్లికి నడవనున్న ప్రత్యేక రైళ్లకు పండుగ తిరుగు ప్రయాణికుల రద్దీ ఏర్పడింది. 07293 నంబరు గల శ్రీకాకుళం రోడ్డు-చర్లపల్లి ఎక్స్‌ప్రెస్‌కు జనవరి 18న బెర్తులు ఫుల్ కాగా, ఆది, సోమ, గురు, శనివారాల్లో అందుబాటులో ఉండే విధంగా ప్రవేశపెట్టిన 07291 నంబరు గల శ్రీకాకుళం రోడ్డు-చర్లపల్లి ఎక్స్‌ప్రెస్‌కు జనవరి 17, 19 తేదీల్లో బెర్తులు నిండిపోయాయి. వీటితోపాటు ప్రతి ఆదివారం దువ్వాడ మీదుగా నడుస్తున్న అగర్తల-చర్లపల్లి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (07029), అనకాపల్లి నుంచి చర్లపల్లి వెళ్లే 07036 నంబరు గల ప్రత్యేక రైళ్లకు కూడా జనవరి 18న బెర్తులు నిండిపోయాయి.


పండుగ రోజుల్లో సికింద్రాబాద్ రైళ్లకు ఖాళీ

పండుగ రోజుల్లో జనవరి 11 నుంచి 15 వరకూ సికింద్రాబాద్ వెళ్లే గోదావరి (12727), గరీబ్‌రథ్ (12739), మహబూబ్‌నగర్ (12861), వందేభారత్ (20708), విశాఖ-నాందేడ్ ఎక్స్‌ప్రెస్ (20811), వందేభారత్ (20833) వంటి రైళ్లకు బెర్తులు ఖాళీ ఉన్నాయి. భువనేశ్వర్ నుంచి వెళ్లే విశాఖ ఎక్స్‌ప్రెస్ (17015)లో కూడా బెర్తులు లభించే పరిస్థితి ఉంది. అలాగే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12805)కు కూడా ఖాళీలున్నాయి. విశాఖ నుంచి ముంబై వెళ్లే ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ (18519)కు జనవరి 11 నుంచి బెర్తులు లభించే పరిస్థితి ఉంటే, భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌కు (11020) మాత్రం బెర్తులు నిండిపోయాయి. హౌరా, భువనేశ్వర్ నుంచి విశాఖ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే కోణార్క్, ఫలక్‌నుమా, ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మాత్రం పండుగ రోజుల్లో బెర్తులు లభించే పరిస్థితి లేదు.

# భారత్ భద్రతకు ముప్పుగా బంగ్లాదేశ్ అనిశ్చితి,,,

**నమస్తే హైదరాబాద్ :** పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో అనిశ్చితి భారత్‌కు సవాల్ విసురుతోంది. భారతదేశ భద్రతపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో పశ్చిమ్ బెంగాల్, బిహార్, అసోం రాష్ట్రాలలో భారత్ మూడు కొత్త ఆర్మీ స్థావరాలను ఏర్పాటు చేసింది. ఈశాన్య రాష్ట్రాల్లో అత్యంత వ్యూహాత్మకమైన 'చికెన్స్ నెక్'గా అని పిలిచే సిలిగురి కారిడార్‌ను రక్షించడమే దీని ముఖ్య ఉద్దేశం. తాజాగా, మిజోరంలో నాలుగో స్థావరాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రణాళికలో భాగంగా చికెన్ నెక్స్ చుట్టుపక్కల భద్రతకు తీసుకోవాల్సిన చర్యల గురించి పరిశీలనకు ఈస్టర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ ఆర్సీ తివారి డిసెంబర్ 19న మిజోరాం రాజధాని ఐజ్వాల్ సమీపంలోని థుంపూయిని సందర్శించనున్నారని పేర్కొన్నాయి. ఈ సందర్భంగా మిజోరాంలో ఆర్మీ బృందాన్ని ఎక్కడ మోహరించాలి? అనేది గుర్తించనున్నారు. బంగ్లాదేశ్ నుంచి ఎదురయ్యే ఎటువంటి దుందుడుకు చర్యలనైనా ఎదుర్కోవడానికి ఇది మొదటి రక్షణ శ్రేణిగా పనిచేస్తుంది. లెఫ్టినెంట్ జనరల్ తివారితో పాటు థర్డ్ కార్ప్స్ %+ూజ% లెఫ్టినెంట్ జనరల్ అభిజిత్ ఎస్. పెంధార్కర్, 17వ మౌంటెయిన్ స్ట్రైక్ కార్ప్స్ %+ూజ% లెఫ్టినెంట్ జనరల్ యష్ అహ్లావత్ కూడా థుంపూయికి వస్తారని వర్గాలు తెలిపాయి. అక్కడ అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్ సీనియర్ అధికారులతో సమావేశమవుతారు. అనంతరం భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులోని పార్వ, సిల్సురి అవుట్‌పోస్టులను సందర్శిస్తారు.

మమిత్ జిల్లా పశ్చిమ ఫైలెంగ్ బ్లాక్‌లోని ఒక పెద్ద గ్రామమైన సిల్సురి.. దక్షిణ మిజోరాంలోని లాంగ్‌ట్లై జిల్లాలో పర్వ బోర్డర్ అవుట్‌పోస్ట్ కు సమీపంగా ఉంది. ముఖ్యంగా, పర్వ భారత్-మయన్మార్, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులకు సమీపంలో ఉంది. బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంగా ఉన్న ఈ సున్నితమైన ప్రాంతంలో ఆర్మీతో పాటు బీఎస్ఎఫ్ కూడా సరిహద్దుల్లో రక్షణ నిర్మాణాలను చేపట్టాలని యోచిస్తోంది. సిల్చార్, మిజోరాం సరిహద్దుల్లోని మూడు బెటాలియన్ కమాండ్ ప్రాంతాలలో బంకర్లు,




'రింగ్ బంధ్‌లు' (తాత్కాలిక లేదా శాశ్వత కృత్రిమ కట్టడాలు), పేలుడు నిరోధక , భూగర్భ ఆయుధాగారాలు నిర్మించనున్నారు.'కార్యాచరణ సున్నితత్వం, ముప్పు అంచనా ఆధారంగా ఈ 'కీలక మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇచ్చాం' అని హోం మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. రాబోయే ఐదేళ్లలో ఈ నిర్మాణాలు జరుగుతాయి. ప్రతి మూడు బెటాలియన్ ప్రాంతాలలో 45 బంకర్లు, రింగ్ నిర్మాణాలు, పేలుళ్లను నిరోధించే గదులు, భూగర్భ ఆయుధాగారాలు నిర్మించనున్నారు.

మిజోరాం సెక్టార్‌లో భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి 85 బోర్డర్ ఔట్‌పోస్ట్‌లు ఉన్నాయి. వీటిని భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే 'సమగ్ర' కార్యాచరణ కేంద్రాలుగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు వర్గాలు వివరించారు. ఇప్పటికే మిజోరాంలోని లుంగ్లీ, లాంగ్‌ట్లై జిల్లాల్లో 40 నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 19 నిర్మాణాలకు అనుమతి లభించింది, కానీ అవి ఎప్పుడు పూర్తవుతాయనేది తెలియదు. రాబోయే ఐదేళ్లలో 26 %దీూా%లలో ఈ నాలుగు కీలక నిర్మాణాలు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు.

# 'సహజీవనం చేసే జంటలకు రక్షణ కల్పించాల్సింది ప్రభుత్వమే': హైకోర్టు

**నమస్తే హైదరాబాద్ :** భారత దేశంలో మారుతున్న సామాజిక పరిస్థితులు, వ్యక్తిగత స్వేచ్ఛపై అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్న జంటలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగంపైనే ఉందని కోర్టు స్పష్టం చేసింది. తమ కుటుంబ సభ్యుల నుండి ప్రాణహాని ఉందని, పోలీసుల నుంచి సరైన స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ.. 12 జంటలు దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా కోర్టు రాజ్యాంగబద్ధమైన హక్కుల గురించి కీలక వ్యాఖ్యలు చేసింది. "ఒక వ్యక్తి వివాహం చేసుకున్నారా లేదా అనే దానితో సంబంధం లేకుండా, ప్రతి పౌరుడికి జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను రాజ్యాంగం ప్రసాదించింది. కేవలం పెళ్లి చేసుకోలేదన్న కారణంతో వారి ప్రాథమిక హక్కులను కాలరాయలేం" అని కోర్టు పేర్కొంది. సామాజిక నైతికత, చట్టబద్ధమైన హక్కుల మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ.. సమాజం ఈ సంబంధాలను అంగీకరించకపోవచ్చు గానీ, చట్టం వీటిని నిషేధించలేదని స్పష్టం చేసింది. మేజర్ల నిర్ణయంలో ఇతరుల జోక్యం తగదుఒక వ్యక్తి మేజర్ (18 ఏళ్లు నిండిన వారు) అయితే.. తాను ఎవరితో ఉండాలి, ఎక్కడ నివసించాలి అనే నిర్ణయం తీసుకునే పూర్తి స్వేచ్ఛ వారికి ఉంటుందని ధర్మాసనం గుర్తుచేసింది. "ఒక మేజర్ తన భాగస్వామిని ఎంచుకున్నప్పుడు.. అందులో కుటుంబ సభ్యులు గానీ, ఇతరులు గానీ అభ్యంతరం వ్యక్తం చేయడానికి లేదా వారి ప్రశాంత జీవనానికి అడ్డంకులు సృష్టించడానికి వీల్లేదు" అని తీర్పులో పేర్కొంది. గతంలో కొన్ని కోర్టులు ఇలాంటి జంటలకు రక్షణ నిరాకరించిన ఉదంతాలను ప్రస్తావిస్తూ.. సుప్రీం కోర్టు వెలువరించిన మార్గదర్శకాలకు అనుగుణంగా తాము ఈ నిర్ణయం తీసుకుంటున్నామని, పాత తీర్పులతో తాము ఏకీభవించడం లేదని జడ్జి స్పష్టం చేశారు. పిటిషన్ దాఖలు చేసిన 12 జంటలు ఎటువంటి నేరానికి పాల్పడలేదని, కేవలం తమకు నచ్చిన విధంగా జీవిస్తున్నారని కోర్టు గుర్తించింది. అందుకే వారికి రక్షణ కల్పించకపోవడానికి ఎటువంటి చట్టపరమైన కారణాలు లేవని తేల్చి చెప్పింది.

# సినిమా



## ఈ విలన్ జీవితం విషాదభరితం.



తెలుగు చిత్రసీమలో బహుముఖ నటుడిగా తనదైన ముద్ర వేసిన రఘువరన్, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. 1990 దశకంలో ఆయన చెప్పిన రెండు లారీల జనాన్ని తీసుకెళ్లి నరికేయండి వంటి డైలాగ్‌లు తెలుగునాట ఎంతగా పాపులర్ అయ్యాయో చెప్పనవసరం లేదు. విలనీకి కొత్త అర్థం చెప్పిన నటుడిగా రఘువరన్ తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్నారు. భయంకరమైన మేకప్, అరుపులు, కేకలతో సాగిపోతున్న ప్రతినాయకుల ధోరణికి ఆయన అడ్డుకట్ట వేశారు. ట్రెండ్‌కు అనుగుణమైన ఆహార్యంలో కనిపిస్తూ, ఆధునిక శైలిలో మాట్లాడుతూ తేనె పూసిన కత్తిలాంటి విలన్‌గా ఆయన కనిపించడం ఆయన ప్రత్యేకత. మిమిక్రీ కళాకారులు కూడా ఆయన వాయిస్‌ను అనుకరించేవారంటే ఆయన ప్రజాదరణను అర్థం చేసుకోవచ్చు. రఘువరన్ కోయంబత్తూర్‌లో పుట్టి పెరిగారు. ఆయన తండ్రి హోటల్ వ్యాపారం చేసేవారు. బీఏ సైకాలజీ చేసిన ఆయనకు ఏదో సాధించాలనే తపన ఉండేది. డిగ్రీ పూర్తయ్యాక మద్రాస్ వచ్చి ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. 1981లో వచ్చిన తమిళ చిత్రం ఏళావదు మనిదన్తో ఆయన సినీ రంగ ప్రవేశం చేశారు. ఈ చిత్రం విడుదలయ్యాక ఆయనకు హీరోగా అవకాశాలు వచ్చినా, ఒక సినిమా కథ విషయంలో జరిగిన చేదు అనుభవం ఆయనను హీరో అనే పదం నుంచే దూరం చేసింది.తెలుగులో ఆయన నటించిన తొలి చిత్రం కాంచన సీత. దర్శక రత్న దాసరి నారాయణరావు ఆయన్ని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేశారు. అయితే, ఆయనకు పూర్తి గుర్తింపు తెచ్చిన చిత్రం చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం. ఇందులో పోలియో వ్యాధిగ్రస్తుడైన ప్రతినాయకుడిగా ఆయన నటన ప్రేక్షకులను కట్టిపడేసింది. రఘువరన్ నట జీవితాన్ని మలుపు తిప్పిన చిత్రం రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన శివ. ఇందులో భవాని పాత్రలో ఆయన ఒదిగిపోయిన తీరు ఎన్నో అవకాశాలను తీసుకొచ్చింది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 200కు పైగా చిత్రాల్లో నటించారు. తెలుగులో దాదాపు 25 చిత్రాల్లో నటించారు. కేవలం విలన్ పాత్రలకే పరిమితం కాకుండా, సుస్వాగతంలో పవన్ కళ్యాణ్‌కు తండ్రిగా, అంజలి సినిమాలో చిన్న పాప తండ్రిగా ఆయన నటించిన తీరు అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు అందుకుంది. రజనీకాంత్‌కు రఘువరన్ మంచి స్నేహితుడు. బాషా చిత్రంలో ఆంటోనీ పాత్ర, ముత్తు, అరుణాచలం వంటి చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకులకు బాగా నచ్చింది. శంకర్ దర్శకత్వం వహించిన ప్రేమికుడు, ఒకే ఒక్కడు చిత్రాల్లో ఆయన అభినయం అందరినీ అలరించింది. ఒకే ఒక్కడు చిత్రంలో ముఖ్యమంత్రిగా తన వయసుకు మించిన పాత్రను ఛాలెంజ్‌గా తీసుకుని, మంత్రుల మేనరిజమ్స్‌ను పరిశీలించి పోషించారు. ఆజాద్ చిత్రంలో పాకిస్తానీ టెర్రరిస్ట్ పాత్ర కోసం టెర్రరిస్టుల వీడియో క్లిప్పింగ్స్‌ను పరిశీలించి మరీ నటించి, నాగార్జున ప్రశంసలు అందుకున్నారు. ఆయన డైలాగ్ చెప్పే తీరు ప్రత్యేకమైనది. స్పష్టంగా, మాటకు మాటకు మధ్య గ్యాప్ ఇస్తూ చెప్పేవారు.

వ్యక్తిగత జీవితంలో, మొదట్లో చెడు అలవాట్లు ఉన్నప్పటికీ, ఆయన వాటిని మానేసి కొత్త జీవితం ప్రారంభించారు. నటి రోహిణితో 1996 ఆగస్టు 23న తిరుపతిలో రహస్యంగా వివాహం చేసుకున్నారు. వీరికి రిషివరన్ అనే కుమారుడు ఉన్నాడు. అయితే, 2004లో రఘువరన్, రోహిణి విడిపోయారు. రఘువరన్ మళ్లీ మద్యానికి బానిస కావడం దీనికి కారణమని అంటారు. ఇదే విషయంపై అప్పట్లో ఆయన తమ్ముడు కీలక కామెంట్స్ చేశారు. తన అన్న మానసికంగా, శారీరకంగా బాగా అలసిపోయి చనిపోయినట్లు తెలిపారు. శనివారం మాత్రమే తన కుమారుడిని ఇంటికి తీసుకొచ్చుకునే చాన్స్ ఉండేదని%ొ% ఆదివారం తిరిగి వాళ్లు తీసుకుపోతారని వెల్లడించాడు. అది కోర్టు నిబంధన. తన కుమారుడు ఎప్పుడైతే తిరిగి వెళ్లిపోతాడో అప్పుడు విపరీతంగా బాధపడేవాడని రఘువరన్ తమ్ముడు స్పష్టం చేశారు. దాంతో మద్యానికి మరింత బానిస అయినట్లు వెల్లడించాడు.కాగా విడాకుల అనంతరం ఆయన కర్ణాటకలోని ప్రకృతి ఆశ్రమంలో చికిత్స పొందారు. 2008 మార్చి 19న రఘువరన్ 49 ఏళ్ల వయసులోనే గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన స్వరపరిచి, పాడిన ఆరు పాటలను రఘువరన్ %-% ఏ మ్యూజికల్ జర్నీ పేరుతో రోహిణి, కుమారుడు సాయి రిషి ఒక ఆల్బం తయారు చేయగా, రజనీకాంత్ విడుదల చేశారు.



## ఈ పండు ఎక్కడ దొరికినా అస్సలు వదిలిపెట్టకండి..

శీతాకాలంలో మార్కెట్లలో లభించే అద్భుతమైన పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని దరే హులి, కరంబల పండు, నక్షత్ర హులి లాంటి పలు పేర్లతో పిలుస్తారు. రుచిలో అద్భుతంగా ఉండే ఈ స్టార్ ఫ్రూట్ ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్టార్ ఫ్రూట్‌లో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పండు శరీరానికి అందించే అనేక ప్రయోజనాలను ఇప్పుడు చూసేద్దాం. స్టార్ ఫ్రూట్లలో విటమిన్ బి6 సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీర జీవక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. ఫలితంగా, శరీరంలోని క్యాలరీలు త్వరగా కరిగిపోయి, కొవ్వు తగ్గుతుంది. ఇది బరువు నియంత్రణకు కూడా తోడ్పడుతుంది.విటమిన్ సి స్టార్ ఫ్రూట్‌లో అధికంగా లభిస్తుంది. ఈ విటమిన్ రోగనిరోధక శక్తిని గణనీయంగా బలపరుస్తుంది, తద్వారా శరీరాన్ని కాలానుగుణ వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సాధారణ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందడంలో ఇది సహాయపడుతుంది. అంతేకాకుండా, స్టార్ ఫ్రూట్‌లో ఉండే విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, అది పొడిబారకుండా నిరోధిస్తుంది, చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. ఫైబర్ విషయానికి వస్తే, సుమారు 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో దాదాపు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఈ అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది గ్యాస్, ఆమ్లత్వం (ఎసిడిటీ) వల్ల కలిగే సమస్యల నుండి ఉపశమనం కలిగించడం ద్వారా మలబద్ధకాన్ని సమర్థవంతంగా తగ్గిస్తుంది. క్రమబద్ధమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఈ పండు నాడీ వ్యవస్థకు కూడా మేలు చేస్తుంది. స్టార్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థ మెరుగుపడుతుంది, నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పుల నుండి ఉపశమనం లభించడంలో ఇది సహాయపడుతుంది.దృష్టిని మెరుగుపరచడంలో స్టార్ ఫ్రూట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా కళ్ళను కూడా రక్షిస్తుంది. విటమిన్ ఎ దృష్టిని మెరుగుపరచడంలో కీలకమైనది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళల్లో కంటి శుక్లాలు రాకుండా నిరోధించవచ్చని, కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. స్టార్ ఫ్రూట్‌లో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును కూడా పెంచి, మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.



## పెరుగుతో కలిపి ఈ 5 పదార్థాలను అస్సలు తినకూడదు.

పెరుగు తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పెరుగు (%జబతీన్/శీస్త్రబతీ%) ఒక పోషకమైన ఆహారం.. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది.. ఇంకా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది.. పెరుగులోని లాక్టోబాసిల్లస్ వంటి మంచి బ్యాక్టీరియా వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. అందుకే.. పెరుగును మన ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. కొన్ని ఆహార పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకోవడం వల్ల తీవ్రమైన సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.. అవేంటో తెలుసుకుందాం..

పెరుగుతో కలిపి తీసుకోకూడని ఆహార పదార్థాలు..

ఉల్లిపాయ: రైతా తయారీలో పెరుగు.. ఉల్లిపాయలను ప్రత్యేకంగా ఉపయోగిస్తారు. చాలా మందికి ఇది ఇష్టం. కానీ ఉల్లిపాయ, పెరుగు కలిపి తినడం వల్ల అజీర్ణం, అసిడిటీ వంటి సమస్యలు వస్తాయి.

పాలు: పాలు %-% పెరుగు వేర్వేరు ప్రభావాలను కలిగిస్తాయి. దీనివల్ల కడుపులో గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పాలు %-% పెరుగును కలిపి తినకూడదు.వేయించిన ఆహారాలు: పెరుగును వేయించిన ఆహారాలతో కలిపి తినకూడదు. వేయించిన ఆహారాలతో కలిపి పెరుగు తినడం వల్ల అజీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల బరువు పెరుగుతారు.

చేప: చేపలు %-% పెరుగు కలిపి తినకూడదు. ఇది శరీరంలో విషాన్ని ఉత్పత్తి చేస్తుంది.. అంతేకాకుండా, ఇది చర్మ అలెర్జీలు, ఫుడ్ పాయిజనింగ్ %-% కడుపు నొప్పులు వంటి సమస్యలను కలిగిస్తుంది.

పుల్లని పండ్లు: పెరుగును పుల్లని పండ్లతో తినకూడదు.. పెరుగు, పండ్లు జీర్ణ స్వభావాల్లో వ్యత్యాసం ఉంటుంది.. ఇది అజీర్ణం వంటి సమస్యలకు దారితీయవచ్చు. అలాగే.. మసాలా పదార్థాలతో కలిపి పండ్లను తినకూడదు.

## బౌలర్ల భీభత్సం..బ్యాటర్ల విధ్వంసం.

దుబాయ్‌లో జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ 2025లో భారత యువ జట్టు సంచలనం సృష్టించింది. శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్‌లో శ్రీలంకను 8 వికెట్ల తేడాతో మట్టికరిపించి టీమిండియా గ్రాండ్‌గా ఫైనల్లో అడుగుపెట్టింది. ఈ విజయంతో ఆసియా కప్ టైటిల్ పోరులో మరోసారి దాయాదుల పోరుకు రంగం సిద్ధమైంది. రెండో సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ విజయం సాధించడంతో ఆదివారం (డిసెంబర్ 21) జరగబోయే ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. సీనియర్ ఆసియా కప్ తరహాలోనే జూనియర్ స్థాయిలో కూడా ఇండో-పాక్ ఫైనల్ వార్ క్రికెట్ అభిమానుల్లో సెగలు పుట్టిస్తోంది.

దుబాయ్‌లో కురిసిన భారీ వర్షం కారణంగా సెమీఫైనల్ మ్యాచ్‌లు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీంతో 50 ఓవర్ల మ్యాచ్‌ను కాస్తా టీ20 ఫార్మాట్ (20 ఓవర్లు) కు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. లంక బ్యాటర్లలో కెప్టెన్ విమత్ దిన్సర (32), చామిక హీనాతగిల (42) మాత్రమే రాణించగా, ఆఖర్లో సేతమిక 30 పరుగులతో స్కోరును పెంచాడు. భారత బౌలర్లలో స్పిన్నర్ కనిష్క్ చౌహాన్, పేసర్ హెనిల్ పటేల్ చెరో రెండు వికెట్లతో లంక నడ్డి విరిచారు.

139 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే (7), స్టార్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (9) కేవలం 25 పరుగులకే అవుట్ అవ్వడంతో భారత అభిమానుల్లో కాస్త టెన్షన్ మొదలైంది. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన విహాన్ మల్హోత్రా (61 నాటౌట్), ఆరోన్ జార్జ్ (58 నాటౌట్) శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపించారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు ఏకంగా 114 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి, 18 ఓవర్లలోనే జట్టును విజయతీరాలకు చేర్చారు. ఆరోన్ జార్జ్ విన్నింగ్ ఫోర్‌తో మ్యాచ్ ముగించడం విశేషం. ఈ టోర్నీలో భారత ప్రస్థానం అజేయంగా కొనసాగుతోంది. గ్రూప్ స్టేజ్‌లో యూఏఈని 234 పరుగుల తేడాతో, మలేషియాను 315 పరుగుల తేడాతో చిత్తు చేసిన భారత్, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను కూడా గ్రూప్ మ్యాచ్‌లో 90 పరుగుల తేడాతో ఓడించింది. టోర్నీలో వరుసగా నాలుగు విజయాలు సాధించి ఫుల్ ఫామ్‌లో ఉన్న భారత్, ఇప్పుడు ఫైనల్లో పాకిస్థాన్‌ను ఎదుర్కోబోతోంది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ గ్రూప్ మ్యాచ్‌ల్లో రికార్డు సెంచరీ (171) బాది ఫామ్‌లో ఉండటం, బౌలర్లు సమిష్టిగా రాణిస్తుండటం భారత్‌కు పెద్ద బలం.



## ఐదో టీ20లో పరుగుల సునామీ ఖాయం

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న ఐదో టీ20 సమరంలో టాస్ ముగిసింది. ఈ నిర్ణయాత్మక పోరులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ చేయనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉండగా, ఈ మ్యాచ్ గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించాలని పట్టుదలగా ఉంది. ఎందుకంటే ఇప్పటివరకు దక్షిణాఫ్రికాపై సొంత గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ కూడా గెలవలేదు. ఈరోజు గెలిస్తే ఆ లోటు తీరిపోతుంది.

ఈ కీలక పోరు కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో మూడు ప్రధాన మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో గత మ్యాచ్‌కు దూరమైన స్పీడ్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సంజూ శాంసన్ తుది జట్టులోకి వచ్చాడు. అలాగే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ కు చోటు దక్కింది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా కాలి బొటనవేలికి గాయం కావడంతో గిల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తన పేసర్ అన్రిచ్ నోకియాను పక్కన పెట్టి, స్పిన్నర్ జార్జ్ లిండేను బరిలోకి దింపింది.

ఈ మ్యాచ్‌లో అందరి కళ్లు యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మపైనే ఉన్నాయి. విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఒక భారీ రికార్డును బద్దలు కొట్టేందుకు అతను కేవలం 47 పరుగుల దూరంలో ఉన్నాడు. ఒక క్యాలెండర్ ఇయర్ (ఏడాది)లో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కోహ్లీ (2016లో 1614 పరుగులు) రికార్డును అభిషేక్ అధిగమించే అవకాశం ఉంది. అదే సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ టీమిండియాను కాస్త కలవరపెడుతోంది. ఈ ఏడాది ఆడిన 18 ఇన్నింగ్స్‌ల్లో సూర్య ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోవడంతో, ఈరోజు భారీ ఇన్నింగ్స్ ఆడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

అయితే, అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది కాబట్టి భారీ స్కోరు నమోదయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళ మంచు కురిసే ఛాన్స్ ఉన్నందున, ఛేజింగ్ చేసే జట్టుకు ప్రయోజనం ఉంటుందని భావించి దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. మరి భారత బ్యాటర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

ఇరు జట్లు స్క్వాడ్స్ ఇవే టీమిండియా : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్

దక్షిణాఫ్రికా స్క్వాడ్ : క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్రం (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జెన్సన్, కార్బిన్ బాష్, లుంగి ఎన్గిడి, ఓట్నీల్ బార్ట్‌మాన్





Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..